ప్రపంచాన్ని ఐక్యం చేసే గిరిజనులు కోయలు

- - సదస్సులో నర్రా ప్రవీణ్ రెడ్డి

నవ తెలంగాణ - నార్కట్ పల్లి

ప్రపంచాన్నికిన ఐక్యం చేసే గిరిజనులు కోయలు అని ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ నర్రా ప్రవీణ్ రెడ్డి అన్నారు. తెలుగు జానపద సాహిత్య పరిషత్తు ,దాక్షిణాత్య జానపద విజ్ఞాన సంస్థ సంయుక్తంగాపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ సదస్సులో 'జానపద విజ్ఞానం - పరిరక్షణ - చర్చా'కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోయ గిరిజన పండుగలు , సాంస్కృతిక విశేషాల'పై పత్ర సమర్పణ చేసి అనంతరం ఆచార్య పులికొండ సుబ్బాచారి, డా.భక్తవత్సల రెడ్డి, సీహెచ్ .వసుంధర, పగడాల చంద్రశేఖర్, ప్రొఫెసర్ సూర్యా ధనంజయ తదితర పెద్దలతో చర్చల్లో పాల్గొన్నారు 'రిజిస్ట్రార్ భట్టు రమేష్, తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఎల్లూరి శివారెడ్డి, డా. కసిరెడ్డి వెంకట్ రెడ్డి, డా.బిట్టు వెంకటేశ్వర్లు, చిగిచర్ల కృష్ణారెడ్డి, డా. కె.శ్యామల, డా. జ్యోతి తదితర జానపద శాస్త్రవేత్తలు పాల్గొని నర్రాను అభినందించారు.

అదనంగా మీ సేవ, ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-డిండి

మండల కేంద్రంలో ఒకే ఒక మీసేవ, ఆధార్ సెంటర్ ఉండడం వల్ల ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అదనంగా మరో మీసేవ, ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు కోరారు. శుక్రవారం ఆయన స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అతిపెద్ద మండలమైన గుండ్లపల్లి లో ఒకే ఒక మీసేవ ఆదార్ సెంటర్ ఉండడం మరో మీసేవ, ఆధార్ సెంటర్ లేకపోవడం వల్ల గుండ్లపల్లి, పరిసర గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చాలా వ్యయ, ప్రయాసాలకు ఓర్చి ప్రజలు డిండికి వస్తే మీ సేవ, ఆధార్ సెంటర్ ల వద్ద పనికాక వట్టి చేతులతో వెళ్ళుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలో మరియొక మీసేవ, ఆధార్ సెంటర్ ని మంజూరు చేయాలని కోరారు.

భారత్ బ్రాండ్ సరుకులేవి..?

- మార్కెట్లో కనిపించని విక్రయ కేంద్రాలు
- వెల్లువెత్తుతున్న విమర్శలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో సతమతమవుతున్న సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం భారత్ బ్రాండ్ పేరుతో రాయితీపై బియ్యాన్ని సరఫరా చేయాలని నిర్ణయించింది. భారత్ రైస్ పేరుతో 29కే కిలో బియ్యం ఇస్తామని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. గత ఆరవ తేదీన భారత రైస్ ను 5 కేజీలు, 10 కేజీల బస్తాల ద్వారా కేంద్ర ప్రభుత్వం మార్కెట్లోకి విడుదల చేసింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఎక్కడ విక్రయిస్తారో సామాన్యులకు తెలియని పరిస్థితి. బహిరంగ మార్కెట్లో సన్న బియ్యం కొత్తరకం కిలో రూ. 44 కి పైగా, పాతరకం బియ్యం రూ. 60 కి పైగా నాణ్యతను బట్టి దొరుకుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చేవి సన్నలా .. దొడ్డు రకమా? తెలుసుకోవడానికి ప్రజలు మార్కెట్లో ఆరాతీస్తే ఎక్కడ సమాధానం లభించలేదు. బియ్యాన్ని ఏ యే కేంద్రాలలో విక్రయిస్తారో సరైన మార్గదర్శకాలు విడుదల చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆలోచన గణం.. ఆచరణ శూన్యం?

భారత్ బ్రాండ్ పథకం ఘనంగా ఉన్న ఆచరణలో కనిపించడం లేదు. నల్లగొండ జిల్లాలో నాపెడు విక్రయ కేంద్రాలు లేకపోవడంతో ఏ కేంద్రాలలో విక్రయిస్తారో తెలియక ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. మరొక పక్క జిల్లా



పౌరసరఫరాల శాఖ అధికారులకు, ఎఫ్‌సీఐ అధికారులకు విషయంపై ఎలాంటి ఆదేశాలు అందలేదని వారు పేర్కొనటం గమనార్హం.

అందుబాటులో లేని సంస్థలకు..

కేంద్ర ప్రభుత్వం రాయితీపై సరఫరా చేస్తున్న సరుకులు సామాన్యులకు అందుబాటులో లేని నాఫెడ్, ఆన్‌లైన్ కేంద్రాలకు అప్పగించడం సరికాదని విమర్శలను వెలువెత్తుతున్నాయి. నేషనల్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్), నేషనల్ కో-ఆపరేటివ్ కన్జ్యూమర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్సిసిఎఫ్), కేంద్రీయ బండార్ లాంటి రిటైర్డ్ కేంద్రాలకు ముఖ్య బాధ్యతలు అప్పగించడంతో సాధారణ పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు వరకు రాయితీ సరుకు చేరే అవకాశం లేదు. దీంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు. స్పష్టత లేని, ఆచరణకు సాధ్యం కాని పథకాలను ఎందుకు అమలుచేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేదని తెలుస్తోంది.

చౌక ధరల దుకాణాలే మేలు..

కేంద్ర ప్రభుత్వం అందరికీ అందుబాటులో లేని ఈ కామర్స్ లాంటి సంస్థలను ఎన్నుకోవడం సరికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొబైల్ వాహనాలలో విక్రయించడంతో పారదర్శకత లేకుండా పోయే అవకాశం ఉంది. మారుమూల ప్రాంతాల వరకు అందుబాటులో ఉండే చౌక ధరల దుకాణాలను భారత్ బ్రాండ్ రాయితీ సరుకుల విక్రయానికి ఉపయోగించుకుంటే బాగుంటుందని చాలామంది అభిప్రాయం. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో పేదలకు ఉచిత బియ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. గతంలో వీటిని సూపర్ మార్కెట్లుగా మార్చలనే ఆలోచనతో రేషన్ డీలర్లకు గోధుమపిండి, సబ్బులు, ఉప్పు, తదితరు నిత్యవసర సరుకులను విక్రయించుకునే అవకాశం కల్పించింది. అనంతరం ఆ విధానానికి స్వస్తి పలికారు. రాష్ట్రంలోని రేషన్ షాపుల్లో బియ్యాన్ని విగ్రహించేందుకు తమకు కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వం అవుట్ లైట్లు రాష్ట్రవ్యాప్తంగా 1200, రాష్ట్రంలో రేషన్ దుకాణాలు 17,000 పైగా ఉండగా నల్లగొండ జిల్లాలో రేషన్ షాపులు 994 ఉన్నాయి. భారత రైస్ విక్రయించేందుకు అనుమతులు ఇవ్వాలని డీలర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే పౌరసరఫరాల శాఖ అధికారులకు వినతి పత్రాన్ని కూడా అందజేశారు.

తలలు పట్టుకుంటున్న బిజెపి నాయకులు..

భారత్ రైస్ ను విక్రయించే కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో చెప్పాలంటూ సామాన్య ప్రజలు బిజెపి నాయకులను సైతం నిలదీస్తున్నట్లు సమాచారం. ప్రజల ఒత్తిడిని తట్టుకోలేక కొంతమంది బిజెపి నాయకులు ఇప్పటికే జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయాన్ని, ఎఫ్సీఐ అధికారులను సంప్రదించినట్లు తెలిసింది. వారికి కూడా అక్కడ సమాచారం లభించకపోవడంతో చేసేదేం లేక వెనుదిరిగినట్లు తెలిసింది. 29 రూపాయల కేజీ బియ్యాన్ని ఏ కేంద్రాలలో విక్రయిస్తారో వారికే తెలియనప్పుడు ప్రజలకు ఏం చెప్పాలో తెలియక తలలు పట్టుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం.



ఆశాల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా ఆశాలకు డిసెంబర్, జనవరి నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాల విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో, వివిధ ప్రభుత్వ పథకాలలో ముఖ్యమైన భూమికి పోషిస్తున్న ఆశాలకు రెండు నెలలుగా వేతనాలు పెండింగ్ ఉండడంతో అలమటించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ఃఈ కాలంలోనే క్రిస్మస్ నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు వచ్చాయని వచ్చే వేతనాలు తక్కువ అవి కూడా రాకపోవడంతో అప్పులు చేసి పండగలు చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. పెండింగ్ వేతనాలు ఇవ్వాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులను సంప్రదిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలని, టీబి స్పుటం డబ్బాలు ఆశాలతో మోపించే పద్ధతి ఆపాలని, ఆన్‌లైన్ పనులు ఆపివేయాలని , ప్రమాద బీమా ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జిల్లా నాయకులు పెంజర్ల సైదులు యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి డి. మహేశ్వరి, తవిటి వెంకటమ్మ, జి.విమల,టీ. పార్వతమ్మ,ఆర్. కవిత, కోరే లలిత, ఆర్ శైలు, వసంత, జె. పద్మ, సలీమా, వజ్రమ్మ ఎస్. జయమ్మ, డి.శారద,బి. రాధిక షాహినా పాల్గొన్నారు.

నన్ను గెలకొద్దు.. మిమ్మల్ని గెలికించుకోవద్దు

- వినే ఓపిక ఉందంటే మీరు చేసిన పాపాలు చెప్తా
- బడ్జెట్ సమావేశంలో వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

'నన్ను గెలకొద్దు.. మిమ్మల్ని గెలికించుకోవద్దు' అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం శాసనసభ బడ్జెట్ సమావేశంలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపి తీర్మానంపై ఆయన ప్రసంగించారు. 'ఎస్.. మీ దాంట్లోనే ఉన్నాం. మీరు చేసిన పాపాలను చెప్తాం. వినే ఓపిక ఉందా మనిషిగా చూడలేని మిమ్మల్ని వదిలిపెట్టి ఆదరించే కాంగ్రెస్ పార్టీకి వచ్చినాను. అవమానించబడ్డ మీదగ్గర నుండి ఆదరించే కాంగ్రెస్‌పార్టీకి వచ్చినాను.. అధ్యక్ష.. నన్ను గెలకొద్దు. మిమ్మల్ని గెలిపించుకో వద్దు' అని అన్నారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 9 ఏండ్ల పాటు నియంత పాలన కొనసాగిందని, కాంగ్రెస్ గెలుపుతో స్వచ్ఛమైన తెలంగాణ ఏర్పాటయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తొలి రోజునే ప్రగతి భవన్ బారికేడ్లను తొలగించి స్వతంత్ర తెలంగాణకు అంకురార్పణ చేశామన్నారు. దళిత జాతిని ఘోరంగా అవమానించిన చరిత్ర బీఆర్ఎస్‌ది అన్నారు. దళితుడైన రాజయ్యను ఉప ముఖ్యమంత్రి చేసి అకారణంగా పదవి నుండి తొలగించి దళిత జాతికి తీరని ద్రోహం చేశారన్నారు. దళితులకు ద్రోహం చేసినందునే ఆ జాతి కాంగ్రెస్ పక్షాన నిలిచి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు దోహదపడిందన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు అహంకారాన్ని తగ్గించుకొని వాస్తవాలను గ్రహించాలని హితవు పలికారు. బీఆర్ఎస్ నిజంగా సంక్షేమ పాలన చేస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క సీటు కూడా ఎందుకు సాధించలేకపోయిందని, నల్లగొండ, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాలో ఒకటి రెండు స్థానాలకే ఎందుకు పరిమితమైందో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. హామీలు అమలు చేసేంత వరకు ఓపిక ఉండాలన్నారు. మరో రెండు గ్యారంటీలు త్వరలో అమలు చేస్తామన్నారు. తెలంగాణ వచ్చిన పదేళ్లలో నా నియోజకవర్గానికి మూసీ మురికి నీళ్ళు తప్ప.. సుక్క నీళ్ళు ఇవ్వలేదన్నారు. వైఎస్ఆర్ చేపట్టిన ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్య రంగాలు. ఒక్కటేమిటి అన్ని రంగాలను ధ్వంసం చేశారన్నారు. గద్దర్ లాంటి గొప్ప ఉద్యమకారులకు ఘోరంగా అవమానాలు చేశారన్నారు. ప్రగతి భవన్ వద్ద ఎర్రటి ఎండలో మూడు గంటల పాటు నిరీక్షించినా కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించిందన్నారు. ఒక్క గురుకుల పాఠశాలకు కూడా సొంత భవనం నిర్మించలేదన్నారు. ఇంత దుర్మార్గం చేసిన ప్రజలు ఏమనుకుంటారన్న ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ మాట్లాడే భాష మార్చుకోవాలన్నారు. ఇప్పటికైనా బబీఆర్ఎస్ గుణపాఠం నేర్చుకోవాలని, వారి మాటలను ప్రజలు నమ్మలేరన్నారు.





సెల్‌ఫోన్ దొంగలు 10మంది అరెస్టు

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి

సెల్‌ఫోన్ దొంగలు పదిమందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు సీఐ ధనుంజయ్, ఎస్సై వీరబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు నిందితుల రిమాండ్ సమయంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకర్లకు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు నేనావత్ సరస్వతి ఉదయం 10 గంటల సమయంలో తన ల్యాప్‌ట్యాప్‌ను బ్యాగ్‌లో పెట్టుకొని ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ల్యాప్‌టాప్‌ను దొంగిలించారు. ఈనెల 6న మణికొండ కృష్ణ హైదరాబాద్ నుంచి ఆర్టీసీ బస్సు ఎక్కి నాగార్జునసాగర్ కు వెళ్తున్నారు. స్థానిక బస్టాండ్‌లో బస్సు ఆపడంతో కృష్ణ బస్సు దిగి వాటర్ బాటిల్ కొనుక్కొని బస్సు ఎక్కుతున్న సమయంలో సెల్ ఫోన్ కొట్టేశారు. బాధితులు సరస్వతి, కృష్ణలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసి టీవీ ఫుటేజ్ పరిశీలించారు. నిందితుల కోసం గాలించగా పూర్వపు కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లా డ్రోన్ మండలం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఎరుకల వెంకన్న ,సురేందర్, పి హరి కృష్ణ, బి.కార్తీక్ ,సిహెచ్.మనోహర్ ,ఈ.విజయ్, కె ప్ర.శాంత్, ఈశ్వర్ ,పి.బాలరాజు, ఈ.మహేష్‌లు, మరో నలుగురు బాలనేరస్తులు టీంగా ఏర్పడ్డారు. ఆదిభట్ల బొంగులూరు గేట్ వద్ద రెండు గదులను కిరాయికి తీసుకొని సెల్‌ఫోన్ చోరీలకు పాల్పడుతున్నారు. వీరు టీంగా ఏర్పడి ఆర్టీసీ బస్టాండ్లలో, షెల్టర్లలో ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో సెల్‌ఫోన్ల చోరీలకు పాల్పడుతున్నారు. పోలీసులు నిందితుల కోసం గాలించగా ఎట్టకేలకు దొరికిపోయారు. శుక్రవారం 10 మంది నిందితులను స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుండి బొలెరో కారు 10 సెల్ ఫోన్లు ,ఒక ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకున్న ఎస్సై వీరబాబును, పోలీస్ సిబ్బందిని సీఐ అభినందించారు.

16న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-నకిరేకల్



మోడీ ప్రభుత్వం అవలంబిస్తోన్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16 జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో ఉపాధి హామీ చట్ట రక్షణ పై ఆ సంఘం రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వేంకులు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటించడం కోసం కార్మిక, కర్షకులంతా ఐక్యంగా ముందు సాగాలని కోరారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం ఫలితంగా కార్మిక హక్కులు కాలరాయబడ్డాయన్నారు. గ్రామీణ బంద్‌లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది బాచుపల్లి ప్రకాష్ రావు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, కేవీపీఎస్ జిల్లా నాయకులు ఒంటెపాక కృష్ణ, వ్యకాస జిల్లా నాయకులు చేగోని నాగయ్య, మక్కా బుచ్చి రాములు, కందిగంటి జానయ్య, గొల్ల ఎల్లయ్య, డెంకెల లింగయ్య, నీలం సైదులు, వంగూరు వెంకన్న శ్రీనివాసు, రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కేరళ ప్రభుత్వంపై కేంద్రం నిరంకుశ ధోరణి మానుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ ధోరణిని మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) చండూరు మండల కమిటీ సమావేశం ఆ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేరళలో విపత్తులు, కష్టకాలంలో కూడా సహాయం చేయకుండా కేంద్రం మొండి చేయి చూపిందన్నారు. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాన్ని అన్ని విధాల ఆటంకాలు కలిగిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటుందని విమర్శించారు. కేరళ ప్రభుత్వం ఆదాయం ఉత్పత్తిలో ముందంజలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సంక్షోభం ఏర్పడిందన్నారు. ప్రతిపక్ష నేతలపై ఈడి ,సిబిఐ ,ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్లను ఉపయోగిస్తోందన్నారు. ప్రభుత్వ వ్యవహారాలలో గవర్నర్ జోక్యం చేసుకొని మితిమీరి వ్యవహరించడంతో ప్రభుత్వ పని విధానం పై ప్రభావం పడుతుందన్నారు. దీనిని మేధావులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, మండల కమిటీ సభ్యులుకొత్తపల్లి నరసింహ, నాయకులుకంచర్ల రవి,గౌసియా బేగం పాల్గొన్నారు.



ఇద్దరు దొంగల అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

వ్యసనాలకు బానిసలుగా మారి దొంగతనాలు చేస్తున్న ఇద్దరిని శుక్రవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులకు పట్టుబడ్డారు. సీఐ నర్సింహా రావు తెలిపిన వివరాల ప్రకారం...కనగల్ మండలం యడవల్లి గ్రామానికి చెందిన పాత నేరస్తుడు రుద్రాక్ష శ్రీను, బేగం పేటలో టెలి కాలర్ గా పనిచేస్తున్న కడప జిల్లా ప్రొద్దుటూరు కి చెందిన సంజీవ రెడ్డి లు వ్యసనాలకు బానిసలుగా మారారు. ఈజీ మని కోసం దొంగతనాలు చేస్తున్నారు. ఈ నెల 6న పట్టణంలోని అశోక్ నగర్ లోని ఓ ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న దిద్దులు, నల్లపూసలగొలుసు, నగదు దొంగలించారు. పక్కవీధిలో ఇంటిముందు ఉన్న బైక్ ని దొంగిలించారు. బైక్ జీపీఎస్ లోకేషన్ ఆధారంగా శుక్రవారం నిందితులను కూకట్ పల్లి లో అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. రుద్రాక్ష శ్రీను పై పలు పోలీస్ స్టేషన్ లలో 40 కేసులు ఉన్నాయి. ఈ నెల 1న చర్లపల్లి జైల్ నుండి వచ్చినట్లు తెలిపారు. నిందితులను గుర్తించడంలో ప్రతిభ చూపిన ఎస్సైలు ఎస్. కృష్ణయ్య, బి. రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ పీ.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్లు రవి, అనిల్, నరేష్, రామకృష్ణ లను అభినందించారు.

11న ఐదవతరగతి ప్రవేశ పరీక్షలు

నవతెలంగాణ-డిండి

గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశం కోసం ఈనెల 11న ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేదీన ఉదయం11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ పరీక్ష ఉంటుందని, గంట ముందు పరీక్ష కేంద్రంకు రావాలని పేర్కొన్నారు. హాల్ టిక్కెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్నులు, ఆధార్ కార్డు, వాటర్ బాటిల్ తప్పనిసరి తీసుకుని రావాలని పేర్కొన్నారు. హాల్ టిక్కెట్ లేనివారు ఆన్ లైన్ లో డౌన్‌లోడ్ చేసుకోవాలని, పరీక్షలో పాల్గొన్నవారు సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, జనరల్ గురుకుల పాఠశాలలో ప్రవేశం ఉంటుందని తెలిపారు.

ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఖండించాలి

నవతెలంగాణ -మిర్యాలగూడ



కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మె చేపడుతున్నట్లు ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ ప్రచార కార్యదర్శి కృష్ణ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ ఆర్టీసీ కార్మికులతో కలిసి సమ్మె పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసేలా కేంద్రం తెచ్చిన ఎంవీ యాక్ట్ సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా రవాణాలో టూరిస్ట్ పర్మిషన్‌లతో పాటు ఓలా ఉబర్ సహా మరో కొన్ని ప్రైవేట్ సంస్థలకు ప్రజా రవాణాలో అనుమతించడం వల్ల ప్రభుత్వ రంగం పై తీవ్ర ప్రభావం పడుతుంది అన్నారు. మూలధన పెట్టుబడి పునరుద్ధరణ చేసి ఆర్టీసీ కార్మికుల జీతాలు, టీ ఏ, డీఏ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందించాలని కోరారు.

విద్యతోనే అభివృద్ధి

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యతోనే అభివృద్ధి సాధ్యమని మిర్యాలగూడ రూరల్ ఎస్సై సతీష్ వర్మ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని తుంగపాడు మోడల్ స్కూల్ పదోవార్షికోత్సవ వేడుకలు ప్రారంభించి మాట్లాడారు. ప్రణాళికాయుతంగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం భోగవెల్లి సునీత జ్ఞాపకార్థం ఆమె భర్త వెంకటరమణ చౌదరి పది, ఇంటర్‌లో అధికమార్కులు సాధించిన విద్యార్థులకు పదివేలచొప్పున నగదుపురస్కారం అందజేశారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య ,సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ చాంద్ పాషాలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని రాజవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను వారు సందర్శించారు. మధ్యాహ్న భోజనకార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు నెలలుగా బిల్లులు, వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుర్రి సైదులు, పెంటపోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రతి విద్యార్థీ సామర్థ్యాలు సాధించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎఫ్ఎల్ఎన్ ద్వారా ప్రతి విద్యార్థీ అన్ని సామర్థ్యాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి పేర్కొన్నారు. నార్కట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో జరుగుతున్న ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని . ఈ విద్యా సంవత్సరం చివరి వరకు ప్రతి విద్యార్థి పూర్తి సామర్థ్యాలు సాధించాలన్నారు . అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కూకుట్ల నరసింహ , ప్రధానోపాధ్యాయులు డి.రాములు , అక్కినపల్లి ,ఎల్లారెడ్డిగూడెం ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేశం, బి.హిమజ , వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రభుత్వాస్పత్రి

నవతెలంగాణ-చండూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి భవనం శిథిలావస్థకు చేరుకుంది. గోడలు, పైకప్పు పెచ్చులూడుతూ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలీక సిబ్బంది, ఆస్పత్రికి వచ్చే రోగులు భయాందోళనకు గురవుతున్నారు. అడుగు భాగం కుంగిపోయి గుంతలమయమైంది. పర్నీచర్ కూడా పూర్తిగా తుప్పుపట్టింది. కొన్నేళ్లుగా మరమ్మతులు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకుండా పోయింది. ఆస్పత్రి పట్టణానికి దూరంగా ఉండటంతో చీకటిపడితే పాముల బెడద లేకపో లేదు. బండలు కిందికి కుంగిపోవడంతో పాములు, ఇతర కీటకాలకు ఆవాసాలుగా మారుతున్నాయి. చండూరులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రభాకర్రెడ్డి పలు సందర్భాల్లో తెలిపిన కొత్త ఆస్పత్రి నిర్మాణం పేరుతో ప్రస్తుత ఆస్పత్రికి మరమ్మతు చేయకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి మరమ్మతుల కోసం ఐదు నెలల క్రితం రూ.68లక్షలు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయి. కానీ భవనాన్ని పరిశీలించిన జిల్లా స్థాయి ఇంజనీరింగ్ విభాగం, ఉన్నతాధికారులు, భవనం పూర్తిగా దెబ్బతిని ఉండటంతో మరమ్మతులు చేసినా ప్రయోజనం ఉండదని కొత్త భవనాన్ని నిర్మించాలని అంచనాలు వేసినట్లు అధికారులు వెల్లడించారు. దీనిపై వైద్యాధికారి రాజును వివరణ కోరగా ఉన్నతాధికారులకు నివేదిక పంపామన్నారు.



30 పడకల ఆస్పత్రి నిర్మించాలి జెరిపోతుల ధనుంజయగౌడ్ (సీఐటీయూ చండూరు మండల కన్వీనర్)



చండూరు ప్రభుత్వాస్పత్రికి రోగులు ఎక్కువగా వస్తున్నారు. ఆస్పత్రి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. కింది భాగం కుంగిపోయింది. రోగులు ఆస్పత్రికి వెళ్లాలంటే భయపడుతున్నారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 పడకల ఆస్పత్రిని త్వరగా నిర్మించి రోగులకు నాణ్యమైన 24 గంటల వైద్య సేవలు అందించాలి.

2

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

మహాలక్ష్మి పథకాన్ని త్వరగా ఆన్‌లైన్ చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీపై గ్యాస్ మంజూరు పథకానికి సంబంధించిన లబ్దిదారుల ఎంపికను త్వరగా పూర్తిచేయాలని సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక కోరారు. శుక్రవారం తిరుమలగిరి మున్సిపల్‌పరిధిలోని ఒకటో వార్డులో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద లబ్ధిదారుల పరిశీలనతో పాటు ఆన్‌లైన్‌లో వివరాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.మహాలక్ష్మి సబ్సిడీ గ్యాస్ కనెక్షన్ డాటా కార్యక్రమంపై తనిఖీ చేశారు.వీరి వెంట కమిషనర్ డి.శ్రీను, మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖదీర్,వార్డ్ ఆఫీసర్ విజయ్, కంప్యూటర్ ఆపరేటర్లు, సంపత్ సింధు పాల్గొన్నారు.



వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాకేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుద్ధా మంగయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు వాసవి కపుల్స్‌క్లబ్ ప్రెసిడెంట్ బుద్ధా శ్రీనివాస్‌గుప్తా, శ్రావణ్‌కుమార్ గుప్త శుక్రవారం పేద ప్రజలకు అమావాస్య అన్నదానం నిర్వహించారు.పన్నెండు నెలల పాటు ప్రతి అమావాస్య కు మా తండ్రి పేరు మీద అన్నదానం నిర్వహిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్బు గవర్నర్ రాచర్ల కమలాకర్, సెక్రటరీ పబ్బతి వేణుమాధవ్, కలకోట్ల లక్ష్మయ్య, సింగరి కొండ రవీందర్, తోట శ్యామ్ కుమార్, ఆర్‌సీ మిట్టపల్లి రమేష్, ఐపీసీ వెంపటి శబరినాథ్, ఆర్‌ఈసీ మంచాల శ్రీనివాస్, జెడీసీ సంతోష్, ఉమేష్, బుద్ధా రంగమ్మ, బుద్ధా శ్రీదేవి, సౌమ్య ,తదితరులు పాల్గొన్నారు.



తమ్మినేని వీరభద్రం దంపతులకు ఘనస్వాగతం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం ఖమ్మం నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న సందర్భంగా మార్గ మధ్యలో సూర్యాపేట మున్సిపాలిటీపరిధిలోని రాయినిగూడెం గ్రామ సమీపంలో గల సెవెన్‌స్టార్ హోటల్ వద్ద కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు.వీరభద్రం దంపతులకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, జిల్లా నాయకులు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.స్వాగతం పలికిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, మేకనబోయిన సైదమ్మ, వీరబోయిన రవి,ధనియాకుల శ్రీకాంత్ ఉన్నారు.



నగదు అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మండల పరిధిలోని సోలిపేట గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ నర్ర సుగుణమ్మ తన భర్త నర్ర రాములు జ్ఞాపకార్థంగా శుక్రవారం రూ.10వేల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారులు చదివిన పాఠశాలకు నగదును అందజేయడం సంతోషంగా ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని విధాలుగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.ఉపాధ్యాయులు నేర్పిన బాటలో నడవాలన్నారు. విద్యార్థులు చిన్నచిన్న ఆశలను నెరవేర్చుకుంటూ, భవిష్యత్తులో ఉన్నత ఆశయాలను అధిరోహించాలన్నారు. విద్యార్థుల ఉపయోగార్థం కుర్చీలకు, సౌండ్‌బాక్స్‌ల నిమిత్తంగా ప్రైమరీ, జిల్లాపరిషత్ స్కూల్‌కు గతంలో కూడా నగదును అందజేయడం తనకు సంతోషంగా వుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్ , ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి,ఉపేందర్, ఉప్పలయ్య,నిర్మల,రాణి,జానకిరాములు,పీఈటీ నాగేశ్వర్,వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

పున్నంరాజు జీవితం నేటి తరానికి ఆదర్శం

నవతెలుగాణ-మఠంపల్లి

పేద,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన పున్నం రాజు జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని తెలంగాణరైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పాండునాయక్ అన్నారు.శుక్రవారం పున్నం రాజు 36వ వర్ధంతి సందర్భంగా మండలంలోని యాతవాకిళ్ళ గ్రామంలో పున్నంరాజు స్మారక స్థూపం వద్ద కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పున్నంరాజు తన జీవితకాలంలో సీపీఐ(ఎం)ఎర్రజెండా పక్షాన యాతవాకిళ్ళ, హనుమంతులగూడెం, బీల్యానాయక్‌తండా, వర్ధాపురం, చెన్నాయిపాలెం తదితర గ్రామాలలో వ్యవసాయ కార్మికుల,రైతుల పక్షాన నిరంతరం వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప నేత అని కొనియాడారు.ఆనాడు ఎంపీ భీమిరెడ్డి నర్సింహారెడ్డి,,ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీనారాయణ సహకారంతో పేదలకు ఇండ్ల నిర్మాణం,వంతెనలు, వేములూరి ప్రాజెక్టులో నిరంతరం నీటి లభ్యత కోసం పాటుపడిన నాయకులన్నారు.తన కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా పేదల కోసం తన జీవితాంతం పనిచేసిన మహనీయుడన్నారు.ఈ కార్యక్రమంలో తాజా, మాజీ సర్పంచ్ కోలహాలం లక్ష్మీ నర్సింహారాజు,మాజీ సర్పంచులు కోలాహలం విశాలాంధ్ర,కోలాహలం కృష్ణంరాజు, సీపీఐ(ఎం) నాయకులు వట్టెపుసైదులు,మండల కార్యదర్శి మాలోతుబాలునాయక్, ములకలపల్లి సీతయ్య,ఎల్లావుల నాగయ్య యాదవ్,కొత్తూరు వెంకన్న, బైరి నాగయ్య, పట్టుకోటి నాగులు, కుక్కల సైదులు, పిట్ట సైదులు,కాశయ్య, ప్రకాశ్,పులి లచ్చయ్య బైరి నరేశ్, కోలాహలం లక్షణ్‌రాజు,సైదాహుస్సేన్, నాగుల్ మీరా,వీరాబాబతదితరులు పాల్గొన్నారు.



చౌటపల్లిలో మెగా ఉచిత పశువైద్య శిబిరం

నవతెలుగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లి గ్రామములో మైహోం సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్వర్యంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆ సంస్థ ప్రెసిడెంట్,యూనిట్ హెడ్ ఎన్.శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు.మైహోం సిమెంట్స్ ఆధ్వర్యంలో సీఎస్‌ఆర్ కార్యక్రమాల కింద ప్రతిఏడాది పశువులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా టీకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఇప్పటివరకు మేళ్లచెర్వు మండలంలో 3,మఠంపల్లి మండలంలో ఒక ఉచిత పశు వైద్యశిబిరం ఏర్పాటు చేశామన్నారు.ఆయాక్యాంపులలో 4 లక్షల మందులు పంపిణీ చేశామన్నారు. చౌటపల్లిలో జరిగిన క్యాంపులో 150గేదెలకు,3వేళ మేకలు,గొర్రెలకు,340 కోళ్లకు, పెంపుడు కుక్కలకు చికిత్సచేసి వ్యాక్సిన్ అందించారు.ఈ క్యాంపులో జిల్లా పశు వైద్య అధికారి శ్రీనివాసరావు,ఎంపీపీ పార్వతి,వెటర్నరీ అడిషనల్ డైరెక్టర్స్ రూప్‌కుమార్, అనిల్‌కుమార్,పశువైద్యులు సుష్మిత, గ్రామ కార్యదర్శి కవిత,ఎంపీటీసీ సైదారాణి, వెంకటనారాయణ,మైహోం సంస్థ జనరల్ మేనేజరు డాక్టర్ కె.నాగేశ్వర్‌రావు, జనరల్ మేనేజర్ మైన్స్ శ్రీనివాస్‌రావు,అడ్వయిజర్ జగన్నాథరావు పాల్గొన్నారు.



పార్టీలోనే ఉంటా..పార్టీ కోసమే కష్టపడతా

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని,మాజీ కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సారథ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ అనంతగిరి మండల నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మండల అధ్యక్షులు గింజుపల్లి రమేశ్ అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ నల్లగొండలో కెసిఆర్ సభను విజయవంతం చేసేందుకు మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు విశ్వేశ్వరరావు, ఐతబోయిన వెంకటేశ్వర్లు,నల్లా భూపాల్‌రెడ్డి,ఎండి అప్జల్,పి.వీరయ్య,రాజమోహన్‌రెడ్డి,గరిడేపల్లి సైదులు,ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరత్నం,రామా నాయక్, పూర్ణచంద్రరావు, ధన్వంతరెడ్డి,రామకృష్ణ,రేవల్లె కృష్ణ,కొల్లు సుబ్బారావు, నరేందర్ రెడ్డి,శంకర్, శ్రీనుబాబు, హనుమంతు వెంకటేశ్వర్లు,వీరారెడ్డి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండల నూతన ఎస్సైగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఏడుకొండలును బీఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, నాయకులు దొంగరి శ్రీనివాస్, సింహాద్రి, దేవదాసు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్యాస్ సబ్సిడీ నమోదు ప్రక్రియ వేగం పెంచాలి

- రెండు రోజుల్లో పూర్తి చేయాలి
- గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-నేరేడుచర్ల

మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ గ్యాస్ నమోదు వివరాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం గరిడేపల్లి మండలకేంద్రం, నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో చేపట్టిన గ్యాస్ సబ్సిడీ నమోదు వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండల పరిధిలో గల జి.పి లలో గ్యాస్ సబ్సిడీ నమోదు వివరాలు సరైన రీతిలో నమోదు కాకపోవడంతో మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో ప్రతిజీపీలోనూ తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జీపీల ప్రత్యేకాధికారుల సమక్షంలో దరఖాస్తులో గల తప్పులను సరిచేసేందుకు చేపట్టిన ప్రత్యేక యాప్ నమోదును పరిశీలించారు.జిల్లా అంతటా అన్ని జీపీలు, మున్సిపాలిటీలలో నమోదు కార్యక్రమం రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గరిడేపల్లికేంద్రం, నేరేడుచర్ల చిల్లేపల్లి గ్రామంలో కలెక్టర్ స్వయంగా పెండెం సైదమ్మ, దుపాటి శ్రీనివాస్ సబ్సిడీ నమోదు వివరాలను యాప్‌లో పొందుపరిచారు.తప్పుగా నమోదు అయిన వివరాల ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని తదుపరి మండలాల వారీగా సబ్సిడీ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ వనజ, నేరేడుచర్ల తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ శంకరయ్య, జీపీ ప్రత్యేక అధికారి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



మునగాల జెడ్పీటీసీపై అనర్హత వేటు



నవతెలంగాణ-మునగాల

మునగాల జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల గెలుపుపై హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి అనర్హత వేటు వేస్తూ తీర్పునిచ్చిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు తెలిపారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో తీర్పుకు సంబందించిన వివరాలను విలేకర్లకు వెల్లడించారు.2019లో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో ఐదుగురు అభ్యర్థులు భరిలో నిలిచారన్నారు.ఇందులో ప్రధానంగా బీఆర్ఎస్,సీపీఐ అభ్యర్థుల మధ్య పోటీ నెలకొందన్నారు.ఎన్నికల పొత్తులో భాగంగా కాంగ్రెస్,సీపీఐ(ఎం) అభ్యర్థి దేశిరెడ్డి జ్యోతి స్టాలిన్‌రెడ్డికి మద్దతు తెలిపిందన్నారు.అయితే ఎన్నికల ఫలితాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి స్వల్ప తేడాతో ఓటమి పాలైందని చెప్పారు.దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు చెల్లదంటూ జ్యోతి కోర్టును ఆశ్రయించిందని పేర్కొన్నారు. ముగ్గురు సంతానం కలిగిన బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా పోటీలో నిలిచారని అభ్యంతరం తెలిపారన్నారు.ఈ మేరకు ఆమె అదే ఏడాది జున్ నెలలో కోర్టును ఆశ్రయించింది.అదే సమయంలో కరోనా ఎఫెక్టుతో సుమారురెండేండ్లు కోర్టు సెలవులు ఉన్నాయన్నారు.మరుసటి ఏడాది జడ్జి లేని కారణంగా సుదీర్ఘ కాలం తీర్పులో జాప్యం చోటుచేసుకుందన్నారు.గతేడాది కాలం కోర్టు విచారణలు చేపడుతూ వచ్చిందన్నారు.వాస్తవంగా ప్రమీలకు ముగ్గురు సంతానం వుందని సాక్ష్యాధారాలు చూపడంతో కోర్టు ఆమె ఎన్నిక సక్రమం కాదని తెలిపిందన్నారు.దీంతో సీపీఐ(ఎం) అభ్యర్థి జ్యోతి స్టాలిన్‌రెడ్డిని జెడ్పీటీసీగా పరిగణిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.ఇట్టి తీర్పు ప్రతులను కోర్టు పార్టీ అభ్యర్థి జ్యోతికి అందించిందని తెలిపారు.తీర్పు జ్యోతి పక్షాన రావడంతో పలువురు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు,మేదరమట్ల వెంకటేశ్వరరావు,పార్టీ మండల కార్యదర్శి చందాచం ద్రయ్య, మండల కార్యదర్శవర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,జూలకంటి విజయలక్ష్మి,దేశిరెడ్డి జ్యోతి స్టాలిన్‌రెడ్డి, నారాయణ్ణగూడెం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మల్లారెడ్డి,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



ఖాతాదారుల శ్రేయస్సే సుధా బ్యాంక్ ప్రధాన లక్ష్యం

- సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్

నవతెలంగాణ-కోదాడరూరల్

ఖాతాదారుల శ్రేయస్సుకు సుధాబ్యాంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. శుక్రవారం బ్యాంకులో కోదాడకు చెందిన బూర్గులక్ష్మీ 2022లో రూ.4 లక్షల రుణం తీసుకుని చెల్లిస్తుండగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. నాడు రుణం మంజూరు సమయంలో బ్యాంకు మేనేజ్‌మెంట్ మేనేజర్ ఖాతాదారుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా సౌకర్యం కల్పించారు.మిగిలిన రుణం చెల్లించాల్సిన అవసరం లేకుండా ఇన్సూరెన్స్ సంస్థ నుండి మంజూరైన మూడులక్షలా యాభై నాలుగువేల రూపాయల చెక్కును ఆమె భర్త శ్రీనివాసరావుకు అందజేశారు.సుధాబ్యాంకు కల్పించే సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులు పనిచేసినచోట ప్రజామన్ననలు పొందాలి

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావునాయక్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఉద్యోగస్తులకు బదిలీలు సహజమని, మనం పనిచేసిన చోట సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావునాయక్ అన్నారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారిగా విశిష్ట సేవలు అందించి సంగారెడ్డి జిల్లాకు బదిలీ పై వెళ్తున్న బెల్లంకొండ శ్రీధర్‌గౌడ్ ఆత్మీయ వీడ్కోలు సమావేశం కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఉద్యోగంలో బదిలీలు సహజమని ప్రతి ఒక్కఉద్యోగి నిబద్ధతతో పని చేస్తూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.సూర్యాపేట జిల్లాలో ఉద్యాన శాఖ ద్వారా శాఖ అభివృద్ధికి రైతులశ్రేయస్సు కోసం శ్రీధర్ విశేషంగా కృషి చేశారాన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీధర్‌గౌడ్‌ను ఉద్యాన శాఖ సిబ్బంది, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది తో పాటు వివిధ శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టుపరిశ్రమ జిల్లా అధికారి ఎస్.వీరకుమార్, ఉద్యాన అధికారులు కన్నా జగన్, స్రవంతి, అనిత, టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, కేవీకే రైతుమిత్ర వ్యవస్థాపకులు ఉపేందర్ రెడ్డి, ఆయిల్‌ఫామ్ కంపెనీ మేనేజర్ జె.హరీష్, సూపరింటెండెంట్ నరహరి, ఏవో మురళి, నరేష్, నరేందర్,ఝాన్సీ, సిబ్బంది రంగు ముత్యం రాజు, భద్రాచలం, సుధాకర్‌రెడ్డి, వెంకట్, సుధాకర్, సాయి, మల్లేశ్, అనిల్, సైదులు, నర్సింహ,గణేష్ పాల్గొన్నారు.





ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రెండు రోజులుగా కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని మండలపరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో కలెక్టర్ వెంకట్రావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని కంపచెట్లు, చెత్త, శిథిలాలు తొలగించాలని, అన్ని రోడ్లు, మురికి కాల్వలు శుభ్రం చేయాలని, అన్ని ప్రభుత్వ సంస్థల భవనాలను శుభ్రం చేయాలని మొక్కలకి నీటిని పోయాలన్నారు.అదేవిధంగా శుక్రవారం ప్రతిఇంటిలో డ్రైడే పాటించాలన్నారు.మహాలక్ష్మి స్కీంలో భాగంగా రూ. 500 రూపాయలకే గ్యాస్ సబ్సిడీ సంబంధించి డేటా ఎంట్రీని పరిశీలించి, డేటా ఎంట్రీని గురువారం పూర్తి చేయాలన్నారు.ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ తుంగతుర్తి వెంకటాచారి, ఎంపీఓ దొడ్డి నరేష్, ఆర్ఐ దైదస్వప్న, పంచాయతీ కార్యదర్శి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

16న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-నూతనకల్

కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల నిరసనగా నెల 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల, వెంకిపల్లి గ్రామాల్లో ఆ సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.పదేండ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవన ఆదాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతున్నదన్నారు.దేశంలో 80 కోట్ల మంది దారిద్ర రేఖ దిగువన మగ్గుతున్నారని తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థను మెరుగుపరిచి 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం, రైతు జిల్లా నాయకులు కందాల శంకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సోమపంగ జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, జంపాల స్వరాజ్యం, పాల్వాయి కవిత, అంజన్ పెళ్లి లక్ష్మయ్య, పులసరి వెంకటముత్యం, బత్తులజనార్దన్, రవి, ఉప్పలయ్య, కల్లేపల్లి భాస్కర్, భువనగిరి లింగయ్య, కట్ట సత్యనారాయణరెడ్డి, వల్లోజు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.





'పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం'

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు రాకుండా చూసుకునే అవకాశం ఉందని డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ అన్నారు శుక్రవారం హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మాధవరాయనిగూడెంలో దోమల నిర్మూలనా చర్యలను ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇండ్ల చెట్టు పక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా ప్రజలు మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు.తద్వారా మలేరియా, డెంగ్యూ, బోదకాలు, చికున్‌గున్యా, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయన్నారు.మండల వ్యాప్తంగా ఐదు టీములు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, బస్తీ దవాఖాన వైద్యురాలు వాణి, ఆరోగ్యకార్యకర్తలు రామకృష్ణ,మాధవి, లిఖిత, 28వ వార్డు కౌన్సిలర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువుమట్టి అక్రమంగా తరలింపు

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-చిలుకూరు

చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని మండలంలోని నారాయణపురం గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.బుధవారం వారు తెలిపిన వివరాల ప్రకారం గత ప్రభుత్వ హయాంలో చెరువులలో పూడిక తీయాలనే ఉద్దేశంతో మిషన్ కాకతీయ అనే పథకం ద్వారా మండలవ్యాప్తంగా 17 చెరువులను ఎంపిక చేయగా 15 చెరువులలో మాత్రమే పనులు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం పూడిక తీసిన నారాయణపురం ఊర చెరువులో అనుమతులు లేకుండా దళారులు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.ఈ విషయం పైస్థాయి అధికారులకు తెలిసిన తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారు. రోజుకు మూడు జేసీబీల సహాయంతో 50 ట్రాక్టర్లలో ఇటుకబట్టీలకు ట్రిప్పుకు రూ.2వేలన ఉండి రూ.3వేల చొప్పున విక్రయిస్తున్నారు.భారీఎత్తున వ్యవసాయ భూములను వేయించర్లగా మార్చడం కోసం రైతులు తమ పంటపొలాలకు మట్టిని తరలిస్తుండడంతో ఎన్నడూ లేని విధంగా మట్టికి గిరాకీ పెరగడంతో కాంట్రాక్టర్లు మట్టి వైపు చూస్తున్నారు. ప్రభుత్వానికి విషయం తెలవకపోవడం వలన అక్రమార్కులు ఇదే అదునుగా భావించి మట్టితో వ్యాపారం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని నారాయణపురం గ్రామస్తులు కోరుతున్నారు.



మట్టి అక్రమతరలింపుదారులపై చర్యలు తీసుకుంటాం
ఏఈ మానస

మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్టు ఆధారాలు లభించలేదు. మట్టి అక్రమ తరలింపుదారులపై చర్యలు తీసుకుంటాం.

యాదవ, కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదవ, కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ అభివృద్ధికి సహకారం అందించాలంటూ శుక్రవారం అసెంబ్లీలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీర్ల ఐలయ్యలకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా యాదవ, కురుమల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారన్నారు. కార్పొరేషన్ ద్వారా విద్య, ఉపాధి, సాంకేతిక రంగాలలో యాదవ, కురుమలు అభివృద్ధి సాధిస్తారని డాక్టర్ లోకేష్ యాదవ్, చరణ్ కౌశిక్ యాదవ్, గౌరీ సతీష్‌లు విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ సందర్భంగా మేనిఫెస్టోలో పెట్టింది కాబట్టి కచ్చితంగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిలతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

డాక్టర్ కూరెళ్ల భావితరాలకు మార్గదర్శకం

నవతెలంగాణ-రామన్నపేట



సాహిత్యమే ఊపిరిగా ఐదు దశాబ్దాలుగా రచనలు చేస్తున్న దాశరథి పురస్కార గ్రహీత, డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య భావితరాలకు మార్గదర్శకమని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూరెళ్ల విఠలాచార్యకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడంతో మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆయనను ఘనంగా సత్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ నకరికంటి మొగులయ్య, మండల అధ్యక్షుడు తాటిపాముల శివకృష్ణ గౌడ్, ఏలే చంద్రశేఖర్, రాచకొండ కృష్ణ, బత్తుల జంగయ్య, రాపోలు నరేష్, తాటిపాముల లింగస్వామి, మధు, శశివర్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండాగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



సంప్రదాయ చేతివృత్తుల వారిని, హస్త కళాకారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో పథకం అమలు కోసం ఏర్పాటు చేసిన జిల్లా అమలు కమిటీ సమావేశంలో అయన మాట్లాడారు. పథకం అమలు పట్ల గ్రామ, పట్టణ స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. చేతి, కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిలో సామర్థ్యం మెరుగుపరిచి ఉత్పాదకత నాణ్యత, ఉత్పత్తులను పెంచడం ఈ పథకం ఉద్దేశ్యమని తెలిపారు. పథకంలో చేరడం వలన విశ్వకర్మ సర్టిఫికెట్, ఐడికార్డుతో పాటు నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకొనుటకు కావలసిన శిక్షణ, టూల్ కిట్స్, రుణ సదుపాయం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకం, మార్కెటింగ్ చేసుకొనుటకు మద్దతు లభిస్తుందని అన్నారు. విశ్వకర్మగా పేరు నమోదు చేసుకుని ఎంపికైన వారికి రెండు రకాలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక నైపుణ్యం ద్వారా 5 నుండి 7 రోజులు, అధునాతన నైపుణ్యానికి 15 రోజులు శిక్షణ అందిస్తూ శిక్షణా కాలంలో ప్రతి రోజు 500 రూపాయల భృతి ఇవ్వడంతో పాటు శిక్షణ అనంతరం 15 వేల రూపాయల విలువైన టూల్ కిట్లు, ధ్రువీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రెండు విడతలుగా లక్ష, రెండు లక్షలు కలిపి మూడు లక్షల వరకు రుణం అందజేయడం జరుగుతుందని తెలిపారు. దశల వారీగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అర్హులైన అందరికి లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం గ్రామ, పట్టణ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరా రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణా రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీ లక్ష్మి, ఎం ఎస్ ఎం ఈ సహాయ సంచాలకులు సుమతి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ బాబు, లీడ్ బ్యాంక్ అధికారి రామకృష్ణ, బిసి అభివృద్ధి అధికారి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన గుంటోజు అంజయ్యచారి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా.. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా నాయకుడు పూస బాలకిషన్, ఎంపిటిసి పూస బాలమణి నరసింహ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గార్దసు సురేష్, కాంగ్రెస్ నాయకులు నాగు అంజయ్య, పెద్దగోని వెంకటేష్, నక్క వెంకటేష్, చిన్నపాక ప్రభాకర్, నల్ల భాస్కర్, మల్లం రమేష్, మేకల నరేష్, మధు, సాయి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని 9వ వార్డులో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా జీఐజడ్ సంస్థ ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపాలిటీ యాప్ పైన ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ సెప్టిక్ ట్యాంకులను శుభ్రపరచడానికి సంబంధించిన లింకును ఈ యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నల్లమాసు సుమా వెంకటేష్ , ప్రతినిధులు ఓం ప్రకాష్, అవినాష్, టీఎంసీ శ్యామల దోసపాటి శ్రీనివాస్, పోతంశెట్టి సువర్ణ, ఆర్పీలు జయశ్రీ, లక్ష్మి, మంగ పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-వలిగొండ

ఫిబ్రవరి16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికసమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలంటూ మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సింగారపు వెంకటేశం, మండల కార్యదర్శి రాధారపు మల్లేశం, వలిగొండ పట్టణ కార్యదర్శి పోలేపాక శంకర్,రేగు బీరప్ప, దొంతర బోయిన భాస్కర్, అంకిరెడ్డి దేవరాజు, గూని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ రిపోర్టర్‌ను పరామర్శించిన చామల

నవతెలంగాణ-భువనగిరి

సీనియర్ రిపోర్టర్ బొబ్బిలి ఉమామహేశ్వర్ తండ్రి బొబ్బిలి ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం బొబ్బిలి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భువనగిరి పట్టణంలోని సమ్మద్ చౌరస్తాలోని బొబ్బిలి ఉమామహేశ్వర్ ఇంటికి వెళ్ళి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ నాయకులు హీరేకార్ శ్రీను, కొల్లోరి రాజు, ముల్తానీ షా, రాజు, రవీంద్ర, కళ్యాణ్, ఆలేరు ఎంపిటీసి ఆరే ప్రశాంత్ ఉన్నారు.

ఉచిత దంతవైద్య శిబిరం



నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో సంధ్య డెంటల్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో డా.సుదీర్ రెడ్డి సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ సింగన బోయిన మల్లేశం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా సంధ్య రాణి, డా. సుదీర్ రెడ్డి. విజయ్ శిరీష. కర్తల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలను భవననిర్మాణ కార్మికులు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట

ప్రభుత్వం అందించే సేవలను భవన నిర్మాణ కార్మికులు ఉపయోగించుకోవాలని సహాయ కార్మిక అధికారి ప్రవీణ్ చంద్ అన్నారు. మండల కేంద్రంలోని కార్మిక శాఖ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరిని ఆవిష్కరించి మాట్లాడారు. భవన నిర్మాణ వృత్తిపై ఆధారపడే కార్మికులు ఈ శ్రామ్ కార్డులు పొంది ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు, జిల్లా ఉపాధ్యక్షుడు రాధారపు మల్లేషం, సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్ అసిస్టెంట్ యాదయ్య, మండల అధ్యక్షులు వంగాల మారయ్య, ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల భిక్షం, యం కృష్ణ, కార్పెంటర్స్ మండల అధ్యక్షుడు శానగొండ వెంకటేశ్వర చారి, బాబ చారి, తరిగొప్పుల వెంకట్ రెడ్డి, గంటెపాక శివ కుమార్, మల్లాచారి పాల్గొన్నారు.

ఇంటర్ వార్షిక పరీక్షలకు సిద్ధం

నవతెలంగాణ-భువనగిరి



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో మొత్తము 12,549 విద్యార్థులు పరీక్షలు 30 కేంద్రాల్లో వ్రాయనున్నారు. జిల్లాలో 17 మండలాలకు గానూ 11 మండలాలలో 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. భువనగిరి 10, భూదాన్ పోచంపల్లి 2, యాదగిరిగుట్ట ఒకటి, రాజాపేట ఒకటి, వలిగొండ రెండు, ఆలేరు రెండు, మోత్కూరు ఒకటి, చౌటుప్పల్ ఐదు, సంస్థాన్ నారాయణపురం రెండు, రామన్నపేట 2, బొమ్మలరామారం రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఇన్విజీలేటర్‌తో పాటు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఇద్దరు డిఈసి నియమించారు. కన్వీనర్ గా ఇంటర్మీడియట్ మోడల్ అధికారి రమణి ని నియమించారు. ఇంటర్మీడియట్ ప్రథమ విద్య సంవత్సరం విద్యార్థులకు ఇప్పటికే ప్రాక్టికల్ పరీక్షలు మొదలయ్యాయి ఈనెల 16వ తేదీన మొదటిసారిగా ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామ్ ను ఏర్పాటు చేశారు. ఈనెల 19న పర్యావరణం పై పరీక్షలు నిర్వహించబడతాయి. కామన్ పరీక్షలు ఫిబ్రవరి 28వ తేదీ నుండి 9 గంటల నుండి 12 వరకు నిర్వహిస్తారు.

ఏర్పాట్లు పూర్తి: ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి

ఈనెల 28 నుండి నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు 30 కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు ఏర్పాటు అయినట్లు నోడల్ అధికారి రమణి తెలిపారు. మంచి నీరు, ఇంటర్నెట్, విద్యుత్తు, టేబుల్స్, ఫ్యాన్స్, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు పూర్తయినట్టు తెలిపారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రల వద్ద పోలీసుల పహర ఇతర ఏర్పాట్లు చేశామన్నారు విద్యార్థులు సమయపాలన పాటించాలన్నారు. జిరాక్స్ షాపులు బందు చేప్పింస్తామన్నారు.

తహసీల్దార్‌కు బీఆర్ఎస్ నాయకుల వినతి



నవతెలంగాణ-రాజాపేట

యాదాద్రి జిల్లాకు మంజూరైన వైద్య కళాశాలను వేరే జిల్లాకు తరలించకపోవడానికి జరుగుతున్న ప్రయత్నాలను నిరసిస్తూ బీఆర్ఎస్ మండల నాయకులు తాహసిల్దార్ దామోదర్‌కి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కళాశాల కోసం సుమారు రూ.182 కోట్ల నిధులు కూడా ఉన్నాయన్నారు. సరైన వసతులు లేవంటూ కళాశాలను తరలించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, మండల పార్టీ ప్రెసిడెంట్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, సట్టు తిరుమలేష, పల్లె సంతోష్ గౌడ్, జస్వంత్, గుర్రం నరసింహులు, కటకం స్వామి, ఎడ్ల రామచంద్రారెడ్డి, మిట్ట కార్తీక్ ,బిల్లకుదురు రాజు, మంత్రాల సుమన్ ,గజ్జల రాజు, కర్రె కనకయ్య వెల్మ రాజు గౌరా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష పార్టీకి ఆటో కార్మికులకోసం మాట్లాడే అర్హత లేదు

- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రతిపక్ష పార్టీకి ఆటో కార్మికులకోసం మాట్లాడే అర్హత లేదని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రతిపక్ష బీఆరెస్ పార్టీ ఎమ్మెల్యేలపై మండి పడ్డారు. బీఆరెస్ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి సభలో ఆటో కార్మికులను ఆదుకోవాలని మాట్లాడుతున్న సందర్భంలో మీ ప్రభుత్వం హయాంలో ఆటో కార్మికులకు న్యాయం చేయలేదని బీర్ల ఐలయ్య ఫైర్ అయ్యారు. యదగిరిగుట్ట అభివృద్ధి పేరు మీద 500 మంది కుటుంబాల పొట్టగొట్టారని మండి పడ్డారు. 300మంది ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. అలాంటి కుటుంబాలను సీఎం చొరవతో ఈ నెల 11తేదీన ఆటోలను యాదాద్రి కొండపైకి అనుమతిస్తున్నారని అన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు చొరవ తో ఆటో కార్మికులకు ఉపాధి కలుగుతుందన్నారు. మంత్రి కొండా సురేఖ చొరవతో కొండపైన భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ హాల్ నిర్మాణం అవుతుందన్నారు.యదగిరిగుట్టను వైటీడీఏ పేరుతో అడ్డాగా చేసుకొని కల్వకుంట్ల కవిత, మంత్రి జగదీష్ రెడ్డిలు, 50శాతం నిధులను దోచుకున్నారని ఆరోపించారు. కనీసం యాదాద్రిలో ఆలయ అర్చకులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని మండిపడ్డారు.



రోడ్డు విస్తరణ చేపట్టాలని చైర్మెన్‌కు వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు విస్తరణ చేపట్టి రోడ్డు వెడల్పు చేయాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. చిన్నకొండూరు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండ అరుణ్‌కుమార్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, అంతటి బాలరాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, సుర్వి నర్సింహాగౌడ్, మొగుదాల రమేశ్‌గౌడ్ ఉన్నారు.

జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ ప్రదర్శన ఫలితాల విడుదల

నవతెలంగాణ-భువనగిరిరూరల్



2022-23 విద్యా సంవత్సరానికి గాను జిల్లాకు ఎన్నికైన 129 ఇన్స్పైర్ ప్రాజెక్టులను గత నెల జనవరి లో జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శన ను ఆన్లైన్ ద్వారా నిర్వహించడం జరిగిందని డీఈవో కే నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఇన్స్పైర్ ప్రాజెక్టుల ఫలితాలను విడుదల చేసి, మాట్లాడారు. విద్యార్థుల యొక్క ప్రదర్శనల వీడియోలు, ఫోటోలను ఇన్స్పైర్ యాప్ ద్వారా అప్లోడ్ చేయడం ద్వారా జిల్లాస్థాయి పోటీలో విద్యార్థులకు తెలిపారు. ఈ ప్రాజెక్టులను ఆన్లైన్ ద్వారానే నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు, స్థానిక ప్రొఫెసర్లు న్యాయ నిర్ణయితలుగా ఉండి మూల్యాంకనము చేసినారనీ, ఎన్నికైన 129 ప్రాజెక్టులలో ఉత్తమమైన 10% ప్రాజెక్టులు అనగా 13 ప్రాజెక్టులు మన జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎన్నుకోబడ్డాయని తెలిపారు. 09.02.2024న నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు పంపిన ప్రదర్శనల ఫలితాలను జిల్లా విద్యాశాఖాధికారి డా కె నారాయణరెడ్డి విడుదల చేశారు. రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులను గైడ్ టీచర్లను అలాగే పాఠశాల బృందాలను ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాదాద్రి భువనగిరి జిల్ల నుండి అత్యధిక ప్రాజెక్టులు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కృష్ణారెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు లింగారెడ్డి, రాధా, నిర్మల జ్యోతి లు పాల్గొన్నారు.

సబ్ జూనియర్ కబడ్డీ జిల్లా సెలక్షన్స్

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఈనెల 11న(ఆదివారం) ఉదయం 10 గంటలకు 33వ సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జిల్లా సెలక్షన్లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు క్రీడా మైదానంలో జరుగుతాయని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు 55 కిలోల లోపు బరువు కలిగి ఉండాలని, 20.03.2008. తర్వాత జన్మించిన వారై ఉండాలని పేర్కొన్నారు. డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ ఆధార్‌కార్డుతో పాటు హాజరు కావాలని, సెలక్షన్‌లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఈనెల 16 నుండి 19 వరకు సూర్యాపేట జిల్లాలోని చింతలపాలెం గ్రామంలో జరుగు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

ప్రజా ఉద్యమాల రథసారథి సీపీఐ(ఎం)కు విరాళాలు ఇవ్వండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి



కష్టజీవులు, పేద ప్రజల సమస్యలపై నిరంతరం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాల రథసారథి సీపీఐ(ఎం)ను ప్రజలు ఆదరించి ఇంటింటి సీపీఐ(ఎం) ప్రోగ్రాంలో భాగంగా విరివిగా విరాళాలు ఇవ్వాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలను కోరారు. శుక్రవారం సీపీఐ(ఎం) మోటా కొండూరు మండల కమిటీ సమావేశం కొమ్మగాని దశరథ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ప్రజల సమస్యలపై కార్మికుల కష్టజీవుల రైతన్నల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ ప్రజల మనలను పొందుతున్న సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలను బలపరచాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు. మండలంలోని గ్రామాలకు ఇంటింటికి వస్తున్న నాయకులను కార్యకర్తలను ఆదరించి ఉద్యమాలను బలోపేతం చేసే ఆర్థిక సహకారం అందించవలసిందిగా విరాళాలు అందించి మద్దతుగా నిలవాల్సిందిగా ప్రజలను కోరారు, ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బోలగాని జయరాములు. మండల కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు భోగ రమేష్ బైరపాక సర్వయ్య బందెల పోశయ్య వంగపల్లి సాయిలు పాల్గొన్నారు.

భూమి కోల్పోతున్న రైతులను కాపాడాలి

- రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజుగౌడ్



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్, వలిగొండ మండలాల్లో ట్రిబుల్ ఆర్ (రీజినల్ రింగ్‌రోడ్డు)తో భూములు కోల్పోతున్న రైతులను కాపాడాలని, ట్రిబుల్‌ఆర్ అలైన్‌మెంట్‌ను వెంటనే మార్చాలని తెలంగాణ రైతుసంఘం చౌటుప్పల్ మండల కమిటీ, వలిగొండ మండలం 13 గ్రామాలకు చెందిన రైతులతో శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజుగౌడ్ హాజరై మాట్లాడారు. ట్రిబుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతుల ప్రాణాలు కాపాడాలని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన విధంగా ఔటర్‌కు 60 కిలోమీటర్ల దూరం నుండి అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 6న మండల పరిధిలోని మందోళ్లగూడెంకు చెందిన రైతు తనకున్న ఎనిమిది ఎకరాల్లో ఆరు ఎకరాలు ట్రిబుల్ ఆర్‌లో పోతుందని మానసిక ఆందోళనతో ఆత్మహత్య చేసుకున్న మామిడి నర్సిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, భూమి కోల్పోతున్న రైతులకు భూమికి ప్రత్యామ్నాయంగా భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడారు. చౌటుప్పల్ మండలంలో 412 ఎకరాల భూమి 500 మంది రైతుల భూములు ట్రిబుల్ ఆర్‌లో పోతున్నాయన్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పందించాలని డిమాండ్‌చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, నాయకులు జల్లెల పెంటయ్య, వెల్గ నర్సిరెడ్డి, వల్లూరి భోగయ్య, మామిడి జంగారెడ్డి, లక్ష్మీనర్సు, మంద బాలకృష్ణ, బాలకృష్ణారెడ్డి, బుర్రి యాదిరెడ్డి, సప్పిడి భూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బోరెం శ్రీనివాస్‌రెడ్డితోపాటు మహిళలు, వందలాది మంది రైతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్‌కేఎం), కార్మిక సంఘాలు సంయుక్తంగా జరప తలపెట్టిన అఖిల భారత కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్, ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు, సీఐటీయు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, ఐఎన్‌టియుసీ జిల్లా నాయకులు భానూరి శేషగిరిరావు, బీఆర్‌టీయు జిల్లానాయకులు పత్తి వెంకటేష్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో టీఎన్‌జీఓ భవనంలో ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్, ఏఐటీయుసీ హమాలీ జిల్లా నాయకులు పల్లె శ్రీను, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఇక్కిరి బీరయ్య, బీఆర్‌టీయు జిల్లా నాయకులు భరత్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్, గోరేటి రాములు, గడ్డం నాగరాజు, మొరిగాడి రమేష్, భానూరి శేషగిరి రావు, బీఆర్‌టీయు జిల్లా నాయకులు పత్తి వెంకటేష్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ఆయా కార్మిక సంఘాల నాయకులు తమ్మిడి రమేష్, బూష శ్రీశైలం,రాజు, కొరుటూరి శ్రీను, సుంచు రాములు, ఇక్కిరి కుమార్, పంజాల మురళి, సుంచు ఆంజనేయులు,బీటీనగరం నర్సింహా,రైతు సంఘాల నాయకులు కొల్లూరి రాజయ్య, చిర బోయిన రాజయ్య, వంగాల నర్సింహారెడ్డి, తమ్మిడి అంజయ్య,దూడల శ్రీదర్, చిర బోయిన కొమురయ్య కడకంచి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వాహణ పకడ్బందీగా ఉండాలి

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి



నవతెలంగాణ-వలిగొండరూరల్

నర్సరీల నిర్వాహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని టేకుల సోమారం, పహిల్వాన్ పురం, రెడ్ల రేపాక గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఆయన సందర్శించి రికార్డులు, టాక్స్ కలెక్షన్ రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పోషక విలువల ఆహారం గురించి తెలుసుకున్నారు. పల్లెప్రకృతివనం, క్రిమిటోరియం, నర్సరీలను పరిశీలించారు. ప్రతి మొక్క బ్రతకాలని, ప్రతి మొక్కని సంరక్షించాలని ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పారిశుధ్య చర్యలను పరిశీలించారు. రెడ్లరేపాక గ్రామంలో డేటా ఎంట్రీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతారెడ్డి, ప్రత్యేక అధికారులు శిరీష,దివ్య, ఏపీవో పరుశురాం, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాస్, జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నాలో... జిల్లా నాయకులు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు గురువారం, శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఈరోజు నేషనల్ ఓబీసీ కాన్ఫరెన్స్ హాల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఓబీసీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు జిల్లా బీసీ సంఘం నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలకు ముందుగానే దేశవ్యాప్తంగా ఉన్న బీసీల లెక్కలను తేల్చాలని, దేశంలో జంతువులకు లెక్కలు ఉన్నాయనీ బలహీన వర్గాల లెక్కలు లేకపోవడం చాలా బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. త్వరలోనే ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో లక్షలాది బీసీ ప్రతినిధులతో ఒక సభను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, జిల్లా నుండి వరికుప్పల మధు, గూడూరు భాస్కర్ , బీసీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

187 మంది హోంగార్డులకు స్థానచలనం


- బదిలీ చేసిన ఎస్పీ రాహుల్‌హెగ్డే
- విధుల నిర్వహణలో క్రమశిక్షణ, పారదర్శకత ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో వివిధ పోలీసుస్టేషన్లు, విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 187 మంది హోంగార్డులకు కౌన్సెలింగ్ నిర్వహించి సీనియారిటీ ప్రకారం ఎస్పీ రాహుల్‌హెగ్డే బదిలీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో హోంగార్డ్స్ పని చాలా ముఖ్యమైనదని, విలువైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. సిబ్బంది అందరూ పారదర్శకంగా పని చేయాలని, ప్రజలకు యూనిఫార్మ్‌డ్ సేవలు అందించాలన్నారు. కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. ఏదైనా సమస్య వస్తే అధికారులకు తెలపాలన్నారు. సిబ్బంది సంక్షేమం కోసం పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో అడ్మిన్ అదనపుఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి, ఆర్ఐ నారాయణరాజు, హోంగార్డ్స్ ఇన్‌చార్జి, యసై అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీలో స్వరక్షా డే..!

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని చలకుర్తి అంగన్వాడీ కేంద్రం -1లో శుక్రవారం స్వరక్షా డే, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ చలకుర్తి సెక్టారు సూపర్ వైజర్ గౌసియా బేగం ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు . బాలలకు ఏదైనా ఆపద ఉంటే 1098, 100, 181 ఉచిత టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ యాదమ్మ ఆయా, లబ్ధిదారులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్‌లో సకల జనులు పాల్గొనాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా, విద్యార్థి, యువజన, మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌లో సకల జనులు పాల్గొనాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఐ(ఎం) మండలకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జహంగీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి వారి హక్కులను కాలరాయాలని చూస్తుందన్నారు. రైతుల పొట్ట కొట్టే నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులకు అన్యాయం చేయాలని, దేశ లౌకికతత్వాన్ని దెబ్బతీయాలనే కుట్ర, రాజ్యాంగ విలువలను హరించివేయాలని ప్రయత్నం బీజేపీ హయాంలో పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్ఐసీ, టెలికం, రవాణా, రక్షణ రంగాలను ప్రయివేట్ పరం చేయాలని బీజేపీ చూస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలలో ప్రయివేట్ సంస్థల వాటాలు పెంచడం ప్రభుత్వరంగాన్ని నీరుగార్చడమేనని మండిపడ్డారు. రోజురోజుకు దేశ ఆర్థిక వ్యవస్థను, దేశ సార్వభౌమత్వాన్ని విదేశీ వ్యక్తులకు తాకట్టు పెట్టే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌లో ప్రజలు, కార్మికులు, విద్యార్థులు, యువజనులు, మేధావులు, ప్రజాతంత్రవాదులు, సకల జనులు పాల్గొని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లాకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేశ్, మండలకమిటీ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, పల్లె మధుకృష్ణ, కొండె శ్రీశైలం, యాదయ్య, ఆదిమూలం నందీశ్వర్ పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్

నవతెలంగాణ-సూర్యాపేట



టీఆర్ఎస్‌కేవీ సంఘానికి రాజీనామా చేసిన బొడ్రాయి బజార్ సెక్టార్ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ శుక్రవారం స్థానిక కార్యాలయంలో సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మీ మాట్లాడారు. అధికారుల ఒత్తిడితో టీఆర్ఎస్‌కేవీలో బలవంతంగా చేర్పించి పోరాడకుండా, హక్కులు సాధించకుండా చేశారన్నారు. పదేండ్లకాలంలో సాధించింది ఏమీ లేక పోరాడే సంఘమైన మాతృ సంస్థ సీఐటీయూలో వందలాది మంది పలు యూనియన్ల నుండి చేరుతున్నారని తెలిపారు. సూర్యాపేట మార్కెట్ దడవాయి నూతన సంఘానికి కాంగ్రెస్ నాయకున్ని, గౌరవ అధ్యక్షునిగా బీఆర్ఎస్ అనుబంధ యూనియన్ నాయకున్ని కార్యదర్శిగా ఎన్నుకో వడాన్ని చూస్తుంటే కార్మిక సంఘాలను నిర్మాణాత్మక నడపడం తెల్వని పరిస్థితి ఉందన్నారు. అందుకే పదేండ్ల పాటు మాయ మాటలు చెప్పి గత అధికార పార్టీ వారు అధికారుల ద్వారా ఒత్తిడి చేయించి బలవంతంగా అనుబంధ యూనియన్‌లో చేర్పించికున్నారని విమర్శించారు. ఇప్పుడూ అధికారం లేక దిక్కు లేని పరిస్థితుల్లో ఏమీ తోయక తప్పుడు పద్ధతులు అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు సుజాత, అనిత, శశిరేఖ, జ్యోతి పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన



చండూరు ..

నవతెలంగాణ-చండూరు

స్థానిక సన్ షైన్ స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన గురించి జిల్లా పారామెడికల్ ఆఫీసర్ ఆరిఫ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుష్టువ్యాధి మైకో బ్యాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియ వల్ల వస్తున్నదని చర్మానికి, నరాలకు సోకుతుందని, ఈ వ్యాధిని నయం చేయవచ్చునని అన్నారు. పాఠశాల కరెస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు ఈ వ్యాధిని ఎండీటీ విధానంలో పూర్తిగా నయం చేయవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ ఆఫీసర్ ఆరిఫ్, పాఠశాల కరెస్పాండెంట్ కోడి వెంకన్న, స్కూల్ డైరెక్టర్ కోడి సుష్మ, డాక్టర్ మాస రాజు, సిహెచ్‌ఓ నర్సింగా రావు, ప్రిన్సిపాల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాంధీజీలో ..అవగాహన

స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాపారామెడికల్ ఆఫీసర్స్ మహమ్మద్ అనీఫ్, చంద్రశేఖర్ ,చండూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాసరాజు మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులపై ఎటువంటి వివక్ష చూపకుండా, వారి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించాలని అన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్. కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, వి.వి. నరసింహారావు, ఏఎన్ఎం సౌజన్య, ఆశా వర్కర్లు నాగమణి, జ్యోతి, సంతోషి, దుర్గా, తరుణి, అంగన్వాడీ టీచర్స్ సునీత, కేదారి, విజయనిర్మల, జగదీశ్వరి, అస్మా బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మాయిల పట్ల వివక్ష వీడాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భువనగిరి



సమాజంలో అమ్మాయిలపై వివక్షత వీడి వారికి సమానత్వపు అవకాశాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మూడవ జిల్లా గర్ల్స్ కన్వెన్షన్‌ను శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో కుకుట్ల శివాని అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయిలు స్వేచ్ఛగా తిరగడానికి మరియు వారి పని, విద్య, వివాహం మరియు సామాజిక సంబంధాలను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకునే వారి సామర్థ్యంపై విస్తృతమైన పరిమితులను విధించబడ్డాయని అన్నారు. సమాజంలో లింగ వివక్షత నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వనం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ నాయకురాలు కొలుపుల సహనా, సిరికొండ భవ్య, చేగురి పూజ, అప్పం పల్లవి, జంపాల ప్రణతి, నర్మదా, గుగ్గిళ్ళ నేహా, ఆకుల కావ్య, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు బుగ్గ ఉదయ్, రాయోజు రమణ, ఎం బాడీ సాయికుమార్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల హక్కుల రక్షణ బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- 13 చలో నల్గొండ బహిరంగ సభను జయప్రదం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పిలుపు

నవతెలంగాణ-చండూరు



తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 13న జరిగే చలో నల్గొండ బహిరంగ సందర్భంగా బీఆర్ఎస్ చండూరు, గట్టుప్పల్ మండలాల సన్నాహక సమావేశం శుక్రవారం చండురు మండలకేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏదో చేస్తుందని నమ్మి అధికారమిస్తే ప్రజలపే ముంచుతూ అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్ల కోసమే మొదటి నుంచి పంచాయతీ నడుస్తుందని తెలిపారు. విభజన చట్టంలోని హామీల్లో భాగంగా కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగించాల్సి ఉన్నప్పటికీ వాటా తేల్చనిదే కేంద్రానికి అప్పగించేది లేదని మాజీ సీఎం కేసీఆర్ తేల్చి చెప్పారన్నారు. ఎన్ని బెదిరింపులు వచ్చినా తల వొగ్గలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు మీటింగ్లకే మన హక్కులను కేంద్రానికి అప్పగించిందనన్నారు. 13న జరిగే చలో నల్గొండ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలిరావాలన్నారు. ఉప ఎన్నిక తర్వాత తాను మునుగోడుకు తీసుకొచ్చిన 570 కోట్లు మురిగిపోయే పరిస్థితి వచ్చింది అన్నారు. చలో నల్లగొండ కార్యక్రమానికి సంబంధించి మునుగోడు ఇన్చార్జి నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ ఈ సభ పార్టీకి సంబంధించింది కాదని ప్రజలందరిది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ మాట్లాడుతూ మళ్లీ జల యుద్ధం మొదలైందని పార్టీ కార్యకర్తలు, నాయకులు విభేదాలు పక్కకు పెట్టి ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. కుక్కకు బొక్క దొరికినట్లుగా కాంగ్రెస్కు అధికారం వచ్చిందని దేశం ముందు తెలంగాణను తలవంచుకునేలా ప్రవర్తిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి తెలంగాణ గొంతు కోసే కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. చండూరు పట్టణ, చండూరు, ఘట్టుప్పల మండలాల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, భూత రాజు దశరథ, ఇడెం కైలాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, జడ్పిటిసి సభ్యుడు కర్నాటి వెంకటేశం, ఎంపీపీ పల్లె కళ్యాణి, కౌన్సిలర్లు అన్నపర్తి శేఖర్, కోడి వెంకన్నచిలుకూరి రాధిక శ్రీనివాస్, మంచుకొండ కీర్తి సంజయ్, తోకల వెంకన్న, డిసిసిబి డైరెక్టర్ జూలూరు శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు యత్తపు మధుసూదన్ రావు, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఉజ్జిని అనిల్రావు, గుర్రం వెంకటరెడ్డి, కొత్త పాటి సతీష్, పెండ్యాల గీత , బొబ్బిలి శ్రీనివాస్ రెడ్డి, ఇడికుడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి

- యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు

కొత్తపల్లి ఆనంద్ యాదవ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడిన భవ్యశ్రీ, వైష్ణవిల కేసును తక్షణ విచారణ జరిపి బాలికల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలంటూ జిల్లా అదనపు కలెక్టర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌లకు యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మహత్యలకు పాల్పడిన బాలికల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రావలసిన ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇప్పించాలని కోరారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్, డిసిపి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, జిల్లా నాయకులు వేల్పుల యాదమల్లయ్య, కౌన్సిలరు వడిషర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, ఊదర నరసింహ యాదవ్, కదారి మల్లేష్ యాదవ్, డేగల అంజయ్య, మోటకొండూరు మండల అధ్యక్షులు మాధర బోయిన నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, రాసాల లింగస్వామి, బీబీనగర్ మండల అధ్యక్షులు సాయికుమార్ యాదవ్, వలిగొండ మండల అధ్యక్షులు వనగంటి వెంకటేశ్ యాదవ్, రాసాల వినోద్ యాదవ్, బీన బోయిన కుమార్ యాదవ్, మేకల బాలు యాదవ్, గుండబోయిన శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

సోమిరెడ్డి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దుబ్బాక యాదగిరి రెడ్డి సోదరుడు దుబ్బాక సోమిరెడ్డి ఇటీవల మృతి చెందారు. శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సోమిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చండూరు



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈనెల 16 న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో కార్మికులతో కలిసి సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రలో నరేంద్రమోడీ ప్రభుత్వం పదేండ్ల పాలన లో దేశంలో కార్మిక రైతు, సామాన్య ప్రజలను విస్మరించి ,బడా పారిశ్రామిక వేత్తల ప్రయోజనం కోసం ఎర్ర తివాచీ వేసి పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. కార్మికులు సెమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ చండూరు మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, ఏఐటిసి మండలనాయకులు కారింగు శ్రీను, గంట నగేష్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

'అమరవీరుల త్యాగాలు మరువలేనివి'




నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

పోరాటాలముద్దు బిడ్డ కోలాహలం పున్నం రాజు పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో కామ్రేడ్ కోలాహలం పున్నం రాజు 36వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. నాడు ఈ ప్రాంతంలో జరిగిన పోరాటాల్లో యాతవాకిళ్ళ గ్రామం నిర్వహించిన పాత్ర మరువలేనిదని అన్నారు. నేటికి ఆ పోరాట గుర్తుల చరిత్ర ఏ చెట్టును అడిగిన పుట్టను అడిగిన అమరవీరుల పోరాటాలు, త్యాగాలు, గుర్తుల చరిత్ర ఏచెట్టును అడిగిన పుట్టను అడిగిన అమరవీరుల పోరాటాలు, త్యాగాలు గుర్తుకొస్తాయన్నారు. యాతవాకిళ్ళ గ్రామంలో పార్టీ రక్షించడంలో పున్నం రాజు నిర్వహించిన పాత్ర మరువలేదన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగేళ్లచారి, శాఖ సభ్యులు తంగేళ్ల గోపరాజు, వెంగల్‌రెడ్డి, నారాయణరెడ్డి, పెందు వెంకటేశ్వర్లు, పారుపల్లి శ్రీను, కట్ట చిన్నగోపాల్‌రావు, కుక్కడపు స్వామి, శాఖమూరి శశికళ, పోలేబోయిన సైదమ్మ, వెంకటమ్మ, బిందు, చిట్టెమ్మ, బొల్లేపల్లి సీతారామరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-నాంపల్లి



జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఐసిడిఎస్ నల్లగొండ జిల్లా అధికారిని కృష్ణవేణి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బాలిక సాధికారత పై, టోల్ ఫ్రీ నెంబర్ 100 పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ధ్యానం పైన, వ్యక్తిగత పరిశుభ్రం పైన అవగాహనా, బాలిక విద్య ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య కుమారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె శేషు కుమార్, కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిణి డి విజయశ్రీ,, ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికల, విజయలక్ష్మి, వసంత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కానిస్టేబుల్ మౌనిక పాల్గొన్నారు.

ఎస్సీ రైతులకు 100శాతం సబ్సిడీతో బ్యాటరీ స్ప్రేయర్స్ పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం లోని శారజిపేట రైతు వేదికలో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం సూక్ష్మ పోషక విభాగం వారి ఆధ్వర్యంలో 10 మంది షెడ్యూల్డ్ కులాల రైతులకు 100% సబ్సిడీ పైన బ్యాటరీ స్ప్రేయర్స్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మృత్తికాశాస్త్ర ప్రధాన శాస్త్రవేత్త శంకర్ మాట్లాడుతూ రైతులకు భూసార పరిరక్షణపై అవగాహన కల్పించి, నేల సారం తగ్గడానికి గల కారణాలను తెలిపారు. అనంతరం ఏడీఏ వెంకటేశ్వర్ రావు మాట్లాడారు. సూక్ష్మ పోషక లోపల నివారణకు 13-0-45 లీటర్ నీటికి 5 గ్రాములు, కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 50ఎస్పీ లీటర్ నీటికి 2 గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యమంలో మండల వ్యవసాయ అధికారి దీప్తి, ఏఈఓలు నాగార్జున,శాలిని,పవన్ కళ్యాణ్, శివకుమార్, రైతులు కంతి కిష్టయ్య, ఆడేపు రామనర్సయ్య షాందేపల్లి రామనర్సయ్య, రాములు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కనీస వేతనం రూ.800 ఇవ్వాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఉపాధి హామీ కూలీలకు కనీసవేతనము రోజుకు రూ800 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కల్కురి బిక్షపతి అన్నారు. ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని భీమన్‌పల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. ఈ నెల 16న నిర్వహిస్తున్న గ్రామీణ బంద్ సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల మధు బూరుగు బిక్షపతి , మల్లేష్ సునీత పులమ్మ కమలమ్మ మంజుల హేమలత పాల్గొన్నారు.

బాలికల మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఇద్దరు విద్యార్థులు మృతికి కారణమైన దోషులను వెంటనే అరెస్టు చేసి, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి ఘటనలకు పాల్పడకుండా కఠిన శిక్ష విధించాలని జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సైరా బాను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సాయికుమార్ కాలేజీలో గల ఎస్సీ హాస్టల్ ను పరిశీలించి మాట్లాడారు. ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల హైకోర్టులో పిటిషన్ వేయనున్నట్లు తెలిపారు. ఇద్దరు అమ్మాయిలు చనిపోయినా కూడా ప్రభుత్వం ఇంతవరకు కారకులైన వారిని ఎందుకు గుర్తించలేకపోయిందని సూటిగా ప్రశ్నించారు. అనుమానితులు ఎవరైనా ఉంటే వారిని అరెస్టు చేసి, విచారణ చేస్తే నిజానిజాలు బయటకు వస్తాయన్నారు. ఆమె వెంట జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పళ్ళ గొర్ల మోదీ రాందేవ్ యాదవ్‌లు ఉన్నారు.

కేతిరెడ్డి ఫౌండేషన్ అపన్న హస్తం

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం కేతిరెడ్డి ఫౌండేషన్ అపన్న హస్తం అందించింది. విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యం గణపవరం గ్రామానికి చెందిన కేతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా సుమారుగా రెండు లక్షల రూపాయల విలువ చేసే 50 డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించారు. దాత వెంకటేశ్వరరెడ్డిని పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరీ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు.

జాతీయ సైన్స్ సంబరాల విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-శాలిగౌరారం



జాతీయ సైన్స్ సంబరాలలో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో గెలుపొందిన వారికి శుక్రవారం బహుమ తులను ప్రదానం చేశారు. డి. నంద్, (డ్రాయి ంగ్)పెర్క కొండారం హైస్కూల్, ఎన్.ప్రవళిక (కవిత్వం) పెర్క కొండారం హైస్కూల్, జి.ప్రత్యూష (పాటలు) గీతాంజలి హైస్కూల్ శాలి గౌరారం, బి.తేజస్విని (ఉపన్యాసం) కేజీబీవీ శాలిగౌరారం నుంచి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మేక నాగయ్య, మండల నోడల్ అధికారి ఎం.సైదులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త సంచుల పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

పట్టణములోని 8వ వార్డ్‌లో తడి, పొడి చెత్త సంచులను కౌన్సిలర్ పంగ రెక్క స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పంగ రెక్క స్వామి మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరువేరు సంచిలో వేసి ఇవ్వాలని వార్డ్ ప్రజలుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

మహిళా హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని ఎస్సీ, బీసీ మహిళ ప్రభుత్వ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ శుక్రవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ ఎస్సీ,బీసీ హాస్టల్ కి సొంత భవనం లేకపోవడం వల్లఅవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే భవనాలను నిర్మించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పట్టణ నాయకులు వినోద్, అనిల్, గణేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

క్లస్టర్ స్పెషల్ ఆఫీసర్ల మార్పు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ పదవి కాలం ముగిసిన అనంతరం ప్రవేశపెట్టిన క్లస్టర్ స్పెషల్ ఆఫీసర్ల పాలనలో నాలుగు క్లస్టర్లలో శుక్రవారం అధికారుల మార్పులు, చేర్పులు చేపట్టారు. అమ్మనబోలు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా ఉన్న మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్‌ను షాపల్లి, నక్కలపల్లికి క్లస్టర్‌కు అక్కడ పనిచేస్తున్న అమ్మనబోలు పశువైద్యాధికారిని డాక్టర్ జోష్ణ ను అమ్మనబోలు ప్రత్యేక అధికారిగా నెమ్మని మాంద్ర గ్రామాలకు మండల పశు వైద్యాధికారి ఆంగోతు రవి నాయక్ , తుమ్మలగూడెం చిప్పలపల్లికి మండల సహాయ ఘనంఖ అధికారి మల్లికార్జున్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎంజీయూలో ప్లేస్‌మెంట్ క్యాంపస్ ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి


మహాత్మా గాంధీ యూనివర్సిటీ, ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో బీఎస్సీ కెమిస్ట్రీ ఎంఎస్సీ కెమిస్ట్రీ బీఫార్మసీ , ఎంబీఏ విద్యార్థులకు శుక్రవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. హెటిరో డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ , కామినేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్స్ వారు పాల్గొన్నారు . ఈ నియామకాల్లో బీఎస్సీ కెమిస్ట్రీ ఎంఎస్సీ కెమిస్ట్రీ బీఫార్మసీ , ఎంబీఏ విద్యార్థులు మొత్తం 90 మంది పాల్గొన్నట్టు ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా ప్రశాంతి తెలిపారు . 50 మంది విద్యార్థులకు వారి సంస్థల్లో ఉద్యోగాలు కల్పించారు. ప్రసాద్, రాంబాబు , రాఘవేందర్ , పర్వీన్ ,హెచ్‌ఆర్‌లు ఎంపిక చేశారు. . ఈ అవకాశం ఇచ్చినందుకు వైస్ ఛాన్సలర్ గోపాల్ రెడ్డికి ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా వై.ప్రశాంతి ధన్యవాదాలు తెలిపారు.

గ్రామంలో ఆర్ఎంపీ.. పట్టణంలో ఎంబీబీఎస్..!

- రూ.వేలల్లో....నెలకు రూ.లక్షల్లో అక్రమసంపాదన
- గ్రామంలో సంపాదన సరిపోక...ప్రస్తుతం విద్యానగరలో ఓ హాస్పిటల్ పెట్టినట్టు గుసగుసలు
- పట్టించుకోని వైద్యశాఖాధికారులు

నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇటీవల దేవుడి పేరుతో ఓ ప్రయివేట్ హాస్పిటల్ ప్రారంభమైందని, గతంలో నడిపిన హాస్పిటల్ యాజమాన్యం వదిలేసి పోవడంతో ప్రస్తుతం ఓ ఆర్ఎంపీ దానిని పేరు మార్చి నడుపుతున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆర్ఎంపీ వైద్యంలో 20 ఏండ్లకు పైగా చేసిన అనుభవంతో తోటి సహచరుల సహకారంతో హాస్పిటల్ పెట్టాడని సమాచారం. కానీ హాస్పిటల్ బోర్డుపై మాత్రం ఓ ఎంబీబీఎస్, ఎండీ డాక్టర్ పేరు ఉంటుందని, కానీ హాస్పిటల్ లోపల డాక్టర్ ఉండడు...ఆర్ఎంపీ మాత్రమే వైద్యసేవలు అందిస్తుంటాడని గుసగుసలు వినిపిస్తున్నాయి.వేరే గ్రామం నుండి వైద్యం పేరుతో చివ్వెంల మండలంలోని ఓ గ్రామానికి వచ్చిన ఆయన 20 ఏండ్లకు పైగా అదే గ్రామంలో వైద్యం చేసి, అదే వైద్యాన్ని అడ్డం పెట్టుకొని ఎల్ఐసీ ఏజెంట్‌గా, అక్రమ చిట్టీల వ్యాపారి గా అవతరమెత్తి తాను వైద్యం చేయాలంటే నాకు పాలసీ లేదా నెలవారీ చిట్టీలు కట్టాలని అమాయక ప్రజలకు భయభ్రాంతులకు గురిచేసి రెండు చేతుల సంపాదించడం మొదలుపెట్టాడని ఆరోపణలు ఉన్నాయి.ఈ రెండింటితో రోజుకు రూ.వేలల్లో, దాదాపుగా నెలకు రూ.లక్షలల్లో సంపాదించడం మొదలుపెట్టాడమే కాక, ఆ గ్రామంలో రెండు చేతుల సంపాదన సరిపోక ప్రస్తుతం జిల్లా కేంద్రంలో విద్యానగర్‌లో ఓ దేవుడి పేరుతో హాస్పిటల్ ను ప్రారంభించాడని గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ హాస్పిటల్‌లో డాక్టర్ ఉండడు... ఇతనే వైద్య సేవలు అందిస్తున్నాడని .. కానీ ఇటుగా చూడాల్సిన ప్రభుత్వ వైద్యాధికారులు మాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుడడంతో ఇతని సంపాదన మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగుతుందని సమాచారం. ఎవరైనా రోగులు నా హాస్పిటల్‌కు వస్తేనే ఊర్లో వైద్యం చేస్తానని లేకపోతే గ్రామంలో వైద్యం చేసే పరిస్థితి లేదని బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ సంపాదన తెరలేపాడని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించి ఇతనిపై, ఇతని హాస్పిటల్‌పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



హాస్పిటల్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

డీఎంహెచ్‌ఓ కోటాచలం

ఎంబీబీఎస్ డాక్టర్ పేరును బోర్డుపై ఉంచి ఆర్ఎంపీ డాక్టర్ వైద్యం చేయడం చాలా తప్పు. అలాంటి హాస్పిటల్‌పై విచారణ చేసి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం.

బీసీ రుణం అయోమయం..


- జిల్లాలో 23,374 మంది దరఖాస్తులు..
- 17,985 మంది అర్హులుగా గుర్తింపు
- రెండో విడత కోసం అర్హుల ఎదురుచూపు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోనుందో..?

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రూ.లక్ష ఆర్థికసాయం కోసం దరఖాస్తు చేసి ఎదురు చూస్తున్న బీసీ లబ్దిదారుల్లో ఆయోమయ పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. పస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి రావడంతో.. ఆర్థిక సాయం అందుతుందా.... లేదా అనే ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాలోని బీసీలలో 15 వర్గాలకు చెందిన 1800 మందికి మొదటి విడత రూ.లక్ష ఆర్థికసాయం అందింది. ఆ తర్వా నిధులు రాక పోవడంతో పాటు ఎన్నికల ప్రణాళిక నియమావళి అమల్లోకి రావడంతో పథకం ఆగిపోయింది.ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేస్తుందనే దానిపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.

జిల్లాలో ఇలా..

సాధారణంగా బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి సబ్సిడిపై బ్యాంకు రుణాలు అందించే వారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో ఒకసారి మాత్రమే రాయితీ రుణాలను అమలు చేసింది. ఆ తరువాత దాదాపు ఆరేండ్లుగా అలాంటి రుణాలు అందించలేదు.ఈ తరుణంలో బీసీలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు బంధు పేరుతో రూ. లక్ష పథకం తీసుకొచ్చి దరఖాస్తులు స్వీకరించగా జిల్లా నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సంవత్సరం జూన్ 2వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా మొత్తం 23,374 మంది దరఖాస్తులు చేసుకున్నారు. తరువాత ఎంపీడీవోల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పర్యటించి దరఖాస్తులను పరిశీలించి 17,985 మందిని అర్హులను గుర్తించారు. ఈ జాబితా ఉన్నతాధికారులకు నివేదించారు. మెదటి విడతలో 1800 మందికి లబ్ధి.మొదటి విడతగా నియోజక వర్గానికి 300 చొప్పున జిల్లాలోని హుజుర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు 1200 మందిని ఎంపిక చేసి రూ.లక్ష సహాయం అందించారు.ఆ తర్వాత ప్రభుత్వం కేటాయించిన నిధులు మిగలడంతో సూర్యాపేట నియోజక వర్గంలో 300 మంది, హుజుర్‌నగర్, కోదాడ, తుంగతుర్తిలో 200 మంది చొప్పున మొత్తం 900 మందిని ఎంపిక చేశారు. ఇందులో కోదాడ 200 మంది మినహా 700 మందికి రూ.లక్ష రుణం అందించారు. జిల్లావ్యాప్తంగా మొదటి విడతలో 2100 మందిని ఎంపిక చేసి 1800 మందికి రుణాలు అందించారు. కోదాడ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి అయ్యే నాటికి ఎన్నికల కోడ్ రావడంతో చెక్కుల పంపిణీ జరుగలేదు.



రుణం కోసం ఎదురుచూపులు

బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో బీసీరుణాలకు దరఖాస్తులు చేసుకున్న వారు అయోమయంలో పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తదా.. లేదా అని ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.అర్హులకు ఈ పథకాన్ని వర్తింపచేయాలని కోరుతున్నారు.

దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని, సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పిలుపునిచ్చారు.శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నీలా రామ్మూర్తి,నేరేడుచర్ల భవన నిర్మాణకార్మిక సంఘం అధ్యక్షులు యారవ శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు.సమ్మెలో కార్మికులందరూ భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాతూరి శ్రీనివాసరావు,షేక్ సత్తార్, గుంజ రవీందర్,మట్టయ్య, నాగరాజు, శ్రీను, భిక్షం,దశరత్, కరీముల్లా,రహీం తుల్లా, కోటయ్య, తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

మునగాల : ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప్త గ్రామీణబంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ,సీఐటీయూ ధ్వర్యంలో నాయకులు శుక్రవారం బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులు పచ్చిపాల శ్రీనివాస్‌యాదవ్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్‌చారి, ఏఐటీయూసీ మండల ఉపాధ్యక్షులు డి.కరుణాకర్, సీఐటీయూ నాయకులు మొరంపాలయ్య, రాఘవరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : ఈనెల 16న చేపట్టిన దేశవ్యాప్త గ్రామీణబంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. స్థానిక భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద సమ్మె కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు.ఈ కార్యక్ర మంలో భవన నిర్మాణకార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు శీలం వేణు, కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, షేక్ ముస్తఫా, సైదులు, వెంకన్న, అమరోస్, నర్సింహారావు, లక్ష్మీలలిత, సోని,నాగేశ్వరావు, అమీర్, వెంకన్న,బుజ్జిబాబు,బడేమియా పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పౌర ప్రజాస్వామ్య పాలన అంతమైందని పెట్టుబడుదారి విధానం కొనసాగుతుందని దీనిపై ఈనెల 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధ సంఘం హెచ్‌పీసీఎల్ ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్స్,వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం హెచ్‌పీసీఎల్ కంపెనీ ముందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ యూనియన్ అధ్యక్షుడు బాబా కోశాధికారి నాగరాజు, సాయిబాబా, శ్రీకాంత్, ఏఐటీయూసీ జిల్లాగౌరవ సలహాదారులు చామల అశోక్,సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు షేక్ లతీఫ్, నీలా శ్రీనివాస్, శ్యాంసుందర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి రాజారామ్ సహాయకార్యదర్శులు టి.సుధాకర్‌రెడ్డి, జీవీ.రాజు,ఎస్.రాఘవరెడ్డి, దీకొండ శ్రీనివాస్, రమేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

కృష్ణాజలాల హక్కుల సాధనకు 13న బహిరంగ సభ

నవతెలంగాణ-తుంగతుర్తి

కృష్ణా జలాల హక్కుల సాధనకు ఈనెల 13న నల్లగొండ జిల్లాకేంద్రంలో తెలంగాణ ఉద్యమ నేత,మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే బహిరంగసభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు.శుక్రవారం మండలకేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఛలో నల్లగొండ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,నాయకులు దొంగరి శ్రీనివాస్,గోపగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాజకీయ శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజకీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు మొరపాక సత్యం, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ ఇందుర్తి వెంకటరెడ్డి మాట్లాడారు.పార్టీ కార్యకర్తలంతా సమన్వయంతో ముందుకుసాగాలన్నారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పాలెల్లి సురేష్‌తో పాటు వార్డు సభ్యులకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రత్నం, లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, మధుసూదన్‌రెడ్డి, కర్నాకర్‌రెడ్డి, వీరారెడ్డి, రత్నం, సంతోష్, ఈదునూరి సంతోష్ పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక

నవతెలంగాణ-కోదాడరూరల్

నేడు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్ ఎన్నిక నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా సామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావు ఎన్నిక బరిలో ఉన్నట్టు సమాచారం.దీనికోసం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్టేజీని మున్సిపల్ అధికారులు సిద్ధం చేశారు.

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శిగా అనుదీప్

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఎర్ర అనుదీప్ తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామకపత్రం అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అనుదీప్ మాట్లా డుతూ నా ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి డీసీసీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్‌కు, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబుకి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేశ్‌కు నాగారం మండల అధ్యక్షులు తోడుసు లింగయ్యకు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్కంటి సోమనలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

రోడ్డు భద్రత సమిష్టి బాధ్యత



ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

రోడ్డు భద్రత అనేది మన అందరి సమష్టి బాధ్యత అని, ప్రమాదాలకు విలువైన జీవితాన్ని బలి చేయవద్దని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. 35వ రోడ్డు భద్రతా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్ లో జరిగిన ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు విలువైన సలహాలు, సూచనలు అందిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అతివేగం తోనే అనర్థాలు జరుగుతాయని, సాధారణంగా ప్రమాదాలకు కారకులైతే రెండు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదాలకు కారకులైతే 10 సంవత్సరాల జైలుశిక్ష పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రమాదాలకు కారకులుగా మారవద్దని, ఆర్థికంగా జీవితాలను నష్టపరుచుకోవద్దని సూచించారు. అలసత్వం, నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రమాదాలు జరగడం వలన మీ కుటుంబంతో పాటు ఇతరుల కుటుంబాలు కూడా రోడ్డున పడతాయని పేర్కొన్నారు. జీవితం చాలా విలువైనదని, రోడ్డు భద్రత ఇంకా ముఖ్యమైనదని, ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా, డీఎస్పీ పరిక నాగభూషణం, పట్టణ సీఐ రాజశేఖర్ లు మాట్లాడుతూ ప్రతివారు కూడా తమ వాహనాలకు ఇన్సూరెన్స్, ఫిట్ నెస్, లైఫ్ టాక్స్ కలిగి ఉండాలని కోరారు. వ్యక్తి గతంగా డ్రైవింగ్ లైసెన్సు ఉండాలని తెలిపారు. హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు తీవ్ర గాయాలు చనిపోయే సంఘటనలు ఎక్కువగా ఉన్నాయన్నారు.పోలీస్ కళాబృందం వారు పాడిన పాటలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడంతోపాటు, ఆచరణలో చూపిస్తే ప్రమాదాల నివారణకు తోడ్పాటు అందించేలా ఉన్నాయి. ప్రమాదాలు జరిగితే జరిగే నష్టాల గురించి, తమ కుటుంబ సభ్యులను, కొడుకులను ప్రమాదంలో కోల్పోతే వచ్చే కష్టాలను, నష్టాలను వివరిస్తూ కన్నతల్లులు, కుటుంబ సభ్యులు, భార్య, పిల్లలు పడే నరకయాతన, వేదనను తమ పాటల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నవీన్‌కుమార్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

తోట హనుమంతరావుకు ఘననివాళి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలపరిధిలోని పెంచికల్‌దిన్న ఆవాస గ్రామమైన గంటవారిగూడెంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోట హనుమంతరావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించారు. వారి భౌతికకాయానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి ఆ పార్టీ కండువా కప్పి ఘననివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వల్లంశెట్ల లచ్చయ్య , మండల నాయకులు వీరమాచనేని కృష్ణయ్య , నేరేడుచర్ల మునిసిపల్ కౌన్సిలర్ బచ్చలక్కూరి ప్రకాష్, నేరేడుచర్ల పి.ఎ.సి.యస్ డైరెక్టర్ తాళ్లూరి సురేష్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సిద్ధపంగ ఆర్కే, ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు ఊట్కూరి సైదులు, గ్రామశాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు, సీనియర్ నాయకులు పెండెం సైదులు, సిరికొండ రామకృష్ణ, సిద్ధపంగ సైదులు, సిద్ధపంగ మట్టయ్య, నాయిని సైదులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్ నుండి యువతను కాపాడుదాం

నవతెలంగాణ-తుంగతుర్తి

యువత మాదకద్రవ్యాలైన గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి బానిసలు కావద్దని తుంగతుర్తి ఎస్సై ఏడుకొండలు అన్నారు.శుక్రవారం తుంగతుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రావులపల్లి గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ బ్రహ్మ మురారి పర్యవేక్షణలో యువతకు మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహనా సదస్సు నిర్వహించి మాట్లాడారు.సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడు వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలోనే గుర్తించినట్లయితే వాటి భారీ నుండి కాపాడవచ్చునన్నారు.ఈ మేరకు మాదకద్రవ్యాల వాడకం ఉన్న పిల్లలను బాధితులుగా పరిగణించి వారికి అవసరమైన కౌన్సెలింగ్ అందించాలన్నారు. మత్తుపదార్థాల సరఫరా ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి వారి మీద పీడీ యాక్ట్ పెట్టడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తున్నామని తెలిపారు.

గృహజ్యోతి వివరాల నమోదు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని,మండలంలోని వివిధ గ్రామాల్లో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలకు మంజూరు చేసుకున్న వారి వివరాలను విద్యుత్ అధికారులు సిబ్బంది ఆన్‌లైన్ ప్రజాపాలన దరఖాస్తు రసీదు ఆహార భద్రతకార్డునెంబర్,ఆధార్ కార్డు నెంబర్, ఫోన్ నెంబర్లను వివరాలను నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో లైన్ఇన్‌స్పెక్టర్లు జోయల్,వెంకటేశ్వర్లు,లైన్మెన్ సంతోష్ రెడ్డి, రాజేష్, జేఎల్ఎం గంగరాజు మల్లికార్జున్,రాంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

13న కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 13వ తారీఖున నల్గొండ జిల్లాకేంద్రంలో జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్ గౌడ్ కోరారు.శుక్రవారం మండలపరిధిలోని వీకే ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుసుకునే దిశగా కార్యకర్తలు పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

యథేచ్ఛగా గంజాయి అమ్మకాలు

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలో గంజాయి అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని పలు గ్రామాల ప్రజలు తెలిపారు.మండలంలోని బేతవోలు కొండాపురం గ్రామాలలో గంజాయిఅమ్మకాలు కొనసాగుతున్నట్టు సమాచారం. మండలంలోని బేతవోలు గ్రామం గంజాయి అన్ని గ్రామాలకు అడ్డాగా నిలుస్తుంది.రానున్న రోజులలో మండలంలోని 17 గ్రామాలకు వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.గంజాయి ఇలాగే కొనసాగితే రాబోవు తరాల వారికి ఎక్కువగా నష్టం జరిగే అవకాశాలు యువత చెడుదారులకు వ్యసనాలకు అలవాటు పడే విధంగా తయారుకావొచ్చని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.రెండుమూడేండ్లుగా ఈ వ్యవహారం కొనసాగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని యాదవ్ జనసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్దన్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక విద్యానగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల, పేద విద్యార్థులు డబ్బులు పెట్టి ప్రైవేటు కళాశాలలో చదవలేక విద్యకు దూరమైతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాలో 2 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయని కానీ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం చాలా బాధాకరమని వాపోయారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు, ప్రభుత్వ పీజీ కళాశాల, అన్ని సబ్జెక్టులతో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ స్కూల్లో, ఇంటర్మీడియట్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో, మెడికల్ కళాశాలలో, పీజీ కళాశాలలో, యూనివర్సిటీలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని నాణ్యమైన విద్య అందించాలన్నారు.ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విద్యార్థిని, విద్యార్థుల ఖాతాలో జమ చేయాలని కోరారు.విద్యాశాఖ బడ్జెట్ 25 శాతం ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు గుద్దేటి శ్యామ్, లింగంపల్లి మధుకర్, మల్లేష్, రవి, మధు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పొరపాట్లు లేకుండా సర్వే చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్



మండలంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సబ్సిడీ పొందేందుకు గ్యాస్ వినియోగదారుల జాబితా లో ఉన్న పొరపాట్ల సవరణ నిమిత్తం జరుగుతున్న సర్వేను నెమ్మికల్,ఆత్మకూర్‌ఎస్ గ్రామపంచాయతీలలో జెడ్పీ సీఈఓ సురేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామ పంచా యతీలలో సర్వే జాగ్రత్తగా ఎలాంటి పొరపాట్లు లేకుండా చేయాలని, ఏదైనా పొరపాట్లు జరిగితే సంబంధిత సర్వే చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూరు, పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ, సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ-చివ్వెంల

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అదేవిధంగా ఫిబ్రవరి 15 సెలవు దినంగా ప్రకటించాలని సూర్యాపేట సేవాలాల్ సేన నియోజకవర్గ అధ్యక్షులు ధరావత్ కృష్ణానాయక్ అన్నారు.శుక్రవారం మండలపరిధిలో పాచ్చ నాయక్‌తండాలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణానాయక్ మాట్లాడారు. సంత్ సేవాలాల్ ఒక సంఘసంస్కర్త, బంజారాల ఆరాధ్యదైవం, ప్రకృతి ప్రేమికుడు, ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడన్నారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, కిషన్‌నాయక్, మల్సూర్, రవి, వెంకటేష్, నాగు, రమేష్, లింగా తదితరులు పాల్గొన్నారు.





బడ్జెట్లో వికలాంగులకు 5 శాతం కేటాయించాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు 5 శాతం నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో పార్వతి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న వికలాంగుల జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించకపోవడం వలన వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. వికలాంగులకు ఐదు శాతం నిధులు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం లోతుకుంట గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా పాక పెంటయ్య, అధ్యక్షులుగా చిలకమారి వీరాచారి ఉపాధ్యక్షులుగా వల్లపు లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా శీల శ్రావణి, సహాయ కార్యదర్శులుగా పాక రాజమణి ఎన్నికైనట్లు తెలిపారు.

ముగిసిన ఐమా వ్యాపార పోటీలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని తూప్రాన్ పేటలో అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో మెగా మేనేజ్‌మెంట్ ఈవెంట్ ఫిబ్రవరి 7 నుండి 9 వరకు ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సహకారంతో ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి వ్యాపార అనుకరణ పోటీని శుక్రవారం నిర్వహించింది. ఈ పోటీలను చాణక్య అని నామకరణం చేశారు. ఈ వేడుకకు ఈవైలో గ్లోబల్ హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ డాక్టర్ వినాయక్ కుమార్ మిశ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ మిశ్రా మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్‌ల నుండి పరిశ్రమ యొక్క అభివృద్ధి చెందుతున్న అంచనాలను హైలైట్ చేసారు. అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సుధాకర్ పాఠ్యాంశాల్లో ఇటువంటి కార్యక్రమాలను చేర్చడాన్ని అనుభవపూర్వక అభ్యాసానికి సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఏఎస్‌బీ సెక్రటరీ అర్జున్ నోముల సంస్థ యొక్క చేయడం ద్వారా నేర్చుకోవడం' అనే సిద్ధాంతాన్ని ప్రతిధ్వనించారు. రీజనల్ ఫైనల్స్‌లో విజేతలుగా నిలిచిన వారికి ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీన్ డాక్టర్ స్వాతికుమారి, కోఆర్డినేటర్ డాక్టర్ వి.వెంకటరావు మాట్లాడారు.

నులిపురుగుల నివారణా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

ఈ నెల 20న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునిపంపుల పిహెచ్‌సి వైద్య అధికారి డాక్టర్ అశ్వినీ కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల వయసు వరకు గల పిల్లచే అల్బెందాజోల్ మాత్రలు మింగించే కార్యక్రమం విజయవంతం చేయటం కోసం ముందస్తు సన్నహాక సమావేశం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్, సిహెచ్‌ఓ చంద్రకళ, హెచ్ ఇ ఓ గోపాల్, పి హెచ్ ఎన్ అండమ్మ, వాణి శ్రీ, మల్లేష్ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్, జూనియర్ కళాశాలల టీచర్స్ కి, లెక్చరర్స్ కి శిక్షణ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అభినందనలు

నవతెలంగాణ-రాజాపేట

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కమిటీ మెంబర్‌గా నియమితులైన సందర్భంగా శుక్రవారం రాజపేట కాంగ్రెస్ నాయకులు సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మండల సమస్యల గురించి వివరిస్తూ అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేష్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గౌటే లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి నాకిర్తి రాజిరెడ్డి, అంకతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోగనున్న మాఘమాసపు పెండ్లిబాజాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాఘమాసం వచ్చేసింది. పెళ్లి భాజలు ఇక మోగనున్నాయి. మాఘమాస పెళ్లి ముహూర్తాలతో ఫిబ్రవరి నెల నుండి మార్చి, ఏప్రిల్ వరకు మూడు నెలల పాటు ఫంక్షన్ హాల్స్ కళకళలాడనున్నాయి. మాఘ మాసపు పెళ్లి ముహూర్తాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 11వ తేదీ నుంచి మాఘమాసం ప్రారంభం కానుండడంతో పెళ్లిళ్లకు మంచి ముహూర్తాలు ఉన్నాయని వేద పండితులు చెబుతున్నారు. ఫిబ్రవరి నెలలో 13, 14, 17, 18, 24, 28, 29 తేదీలలో మార్చి నెలలో 2, 3, 15, 17, 20, 22, 24, 25, 27, 28, 30 తేదీలలో, ఏప్రిల్ నెలలో 3, 4, 9, 18, 19, 20, 21, 22, 24, 26 తేదీలలో వివాహాలు. ఇవి దాటితే మళ్ళీ ఆగస్టులోనే ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

- ప్రభుత్వ ఖజానాకు గండి
- వేలాది రూపాయల మట్టిని అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియా
- అనుమతి లేకుండా చెరువులో బావి తీసి మట్టిని తరలిస్తున్న వైనం
- నాయినవాని కుంట గ్రామంలో యథేచ్ఛగా చెరువు మట్టి తరలింపు
- మీడియా వారిని బెదిరిస్తున్న మట్టి మాఫియా

నవతెలంగాణ -పెద్దవూర

ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా కొండంత తవ్వకాలు జరుపుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. పెద్దవూర మండల పరిధిలోని నాయిన వాని కుంట గ్రామ చెరువు నుండి గత ఐదు రోజులుగా చెరువు మట్టినితరలిస్తున్నారు.చెరువులో మట్టిని తీసుకోవాలన్న, బావి తీయాలన్న సంబదిత అధికారుల అనుమతి తీసుకోవాల్సి వున్నా ఎలాంటి అనుమతులు లేకున్నా బావితవ్వుతున్నారు. తవ్వగా తీసిన మట్టిని చుట్టూ పక్కల గ్రామాలకు దాదాపు 10 ట్రాక్టర్ల తో ఒక్కో ట్రిప్పు దురాన్ని బట్టి 400నుంచి 500 లవరకు అమ్ముతున్నారు. ప్రింట్ మీడియా చెరువు దగ్గరికి వెళ్లి పోటీలు తీసి వారిని అడుగగా మాపొలాలు ఎండి పోతున్నాయి. అందుకే చెరువులో బావి తవ్వి జేసిబి ఖర్చుల కోసం మట్టిని అమ్ముతున్నామని ఖరాఖాండిగా 'మీరు మీడియా అయితే మాకేంది మేము అలాగనే తవ్వుతాం ఏమిచేసుకుంటారో చేసుకోరి' అని మీడియా వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారు.

మీడియా వారిని బెదిరిస్తున్న మట్టి మాఫియా

ఈ విషయం తెలుసు కొని తహసీల్దార్ గురువారం మధ్యాహ్నం మట్టి తోలకాన్ని ఆపి వేసింది.అధికారులు మట్టి తరలింవు అడ్డుకున్న తరువాత అక్కడి వచ్చి అడిగి ఫొటోలు తీసిన నవతెలంగాణ జర్నలిస్ట్ వల్లే మట్టి తోలకం అపారని ఫోన్ లో శుక్రవారం సాయత్రం ఫోన్ చేసి బెదిరింపులకు గురు చేశారు.శుక్రవారం ఉదయం నుంచి మళ్ళీ బావి తీస్తు మట్టిని తోలుకుంటున్నాము.నువ్వు ఏమి చేసుకుంటావో చేసుకో అని నాయిన వాని కుంటకు చెందిన ఓ వ్యక్తి మాప్రభుత్వం మీరేమి చేయలేరని బెదిరింపులకు ఏమి చేసుకుంటావో చేసుకో అని బెదిరింపులకు గురు చేశారు. ఇదే అదునుగా చేసుకొని కొందరు వ్యవసాయ పొలంలో చెరువు మట్టిని పోసుకుంటున్నట్లు సమాచారం.ఇన్నేళ్లుగా ఇంతగా బావులు తీసి మట్టిని తరలించడం ఎన్నడూ చూడలేదని చుట్టుపక్కల రైతులు చెప్పడం విశ్లేషం.



ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి

ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు గురువారం మట్టి తోలాకాన్ని ఆపివేశారు. అయితే శుక్రవారం ఉదయం 8 గంటలనుంచి మళ్లీ మట్టి తోలు తున్నారు.అయిన ఇరిగేషన్ అధికారులు, ఉన్నతాధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. చర్యలు తీసుకోవలసిన మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. బుధవారం మట్టి తరలింవు అపుచేయగా మళ్లీ శుక్రవారం మళ్లీ తరలిస్తున్నారని ఏమైనా వారికి ఎంత మామూలు ముట్టాయా అని చర్చించు కుంటున్నారు.ఇప్పటి కైనా చెరువు లో బావి తీసి ఆ మట్టి అక్రమ రవాణా పై ఉన్నతాధికారులు దృష్టి సారించి మట్టి మాఫియా ఆగడాలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు. ఇలాగే చెరువు నుంచి మట్టి తరలిస్తే చెరువులో నీళ్ల నిలువ ఉండకుండా రైతులు బోర్లు ఎండిపోయి పంట నష్టం వాటిల్లే ప్రమాదముందని పలువురు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి అనుమతి లేకుండా చెరువు మట్టి అక్రమ తరలింపుకు అడ్డు కట్ట వేయాలని రైతులు కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

తహసీల్దార్ సరోజ పావని.. పెద్దవూర

గురువారం నాయినవాని కుంట చెరువులో కొందరుఅనుమతి లేకుండా మూడు రోజులుగా బావిని తవ్వుతూ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తుల ద్వారా తెలుసుకుని ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇవ్వగా చెరువు మట్టి తరలింవు ను అడ్డుకొని నిలిపి వేశారు. అయితే శుక్రవారం ఉదయం నుంచి మళ్లీ మట్టిని ట్రాక్టర్ల ద్వారా తారలిస్తున్నట్లు తెలిసింది. పరిశీలించి అక్కడ వున్నా ట్రాటర్లు, జేసిబి షీల్ చేస్తాం. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పండ్ల మొక్కల ద్వారా రైతులకు ఆదాయం పెంచడమే తమ సంస్థ లక్ష్యమని గ్లాస్‌ఫ్యాక్టరీ మేనేజర్ శివరామ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తుక్కాపురం గ్రామంలో ఎజిఐ గ్రీన్‌ప్యాక్ సియస్ఆర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పుచ్చపండ్ల క్రాప్‌పై రైతులకు అవగాహన సదస్సును దిలాసా జాన్వికాస్ ప్రతిష్ఠాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల హార్టికల్చర్ ఆఫీసర్ సైదులు, ట్రైనర్ శంకర్ గౌడ్, ఏజిఐ సీనియర్ మేనేజర్ శివరాం, ఎజియమ్ సెక్యూరిటీ జోగి రెడ్డి, గ్రామ సర్పంచ్ పద్మ మహేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పొట్టిమర్రి నుండి ఉచిత ఆటో సర్వీసులు ఏర్పాటు

నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోని చల్లూరు సమీపంలోని యాదాద్రి మేడారం చల్లూరు జాతరకు వచ్చే భక్తులకు పొట్టిమర్రి నుండి ఉచిత ఆటో సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు జాతర నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం వారు వివరాలు తెలుపుచూ ఈనెల 21వ తేదీన సారలమ్మ గద్దపైకి ఊరేగింపుగా రానుందని, 22వ తేదీన సమ్మక్క గద్దెపైకి రానుందని, 23వ తేదీ మొక్కులు, 24వ తేదీ అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని తెలిపారు. భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు, ఎలాంటి టికెట్లు లేకుండానే ఉచితంగా అమ్మవార్ల దర్శనం కల్పిస్తున్నట్లు వారు చెప్పారు. జాతరలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని భక్తులను కోరారు.

ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ మీట్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలో 14వ విడత సామాజిక తనిఖీ కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించగా.. భువనగిరి ఎంపీడీవో నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామాలలో జరిగిన పనులపై తనిఖీ బృందం పనులను పరిశీలించడం జరుగుతుందని, తనిఖీ బృందాల సభ్యులు గ్రామాలకు వెళ్ళినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో బాలస్వామి, ఈసీ, ఎస్ఆర్పి టిపిడిఆర్‌పి, పంచాయతి కార్యదర్శి, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులకు శుక్రవారం దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.దీప ప్రారంభించారు. డాక్టర్ జయంత్‌కుమార్, డాక్టర్ సౌజన్యలు 614 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీచేశారు. దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జ్ వల్లూరి వెంకటరాజు మాట్లాడుతూ నాలుగు లక్షల 34వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులు, పాదరక్షలు, మెడిసిన్స్ అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దివీస్ అధికారి ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్ సెమినార్‌లో మదర్ థెరిసా విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో భువనగిరి పట్టణానికి చెందిన మదర్ థెరిసా స్కూల్ 9 తరగతి విద్యార్థి రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించినట్లు కళాశాల పాఠశాల కరస్పాండెంట్ సి సురేష్ తెలిపారు. కాగా శుక్రవారం పాఠశాలలో విద్యార్థికి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.